
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
20
బుధవారం 9 ఆగస్టు 2017



ఎయిర్‌పోర్ట్‌లో వెంకయ్యనాయుడికి ఘన స్వాగతం

ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్యనాయుడికి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. మంగళవారం ఆయన తిరుపతి నుంచి విమానాశ్రయానికి చేరుకోగానే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, ఎమ్మెల్యేలు కిషన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి తదితరులు పూలబొకేలు, శాలువాలతో సన్మానించారు.

20 లో



శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతం పలుకుతున్న బీజేపీ నాయకులు

రైతులే కథానాయకులు



- కరెంట్ పీడ పోయింది
- మన డబ్బును మనమే ఖర్చు చేసుకుందాం.. ఆదాయం ఉంది, డబ్బు ఉంది
- అవినీతి, కుంభకోణాలు లేకుండా రెవెన్యూ ల్యాండ్ రికార్డ్స్ సెట్‌రైట్ చేయిస్తున్నా
- ఇంటింటికీ ఆరు మొక్కలు నాటిన వారికి రెండేసి పాడి గేదెలు
- గ్రామాలాభివృద్ధికి అధిక నిధులు
- మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి గ్రామసభలో సీఎం కేసీఆర్ వరాల జల్లులు

20 లో



గ్రామాల్లో విద్యార్థులు, రైతులు కథానాయకులుగా తయారుకావాలి. రాష్ట్రంలో కరెంటు పీడ పోయింది. రానున్న రోజుల్లో అన్ని జిల్లాలకు 24గంటల కరెంటు సరఫరా చేస్తాం. భూముల మ్యుటేషన్ అధికారం తహసీల్దార్లకే అప్పగించనున్నాం. నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలను సృష్టించడానికి వీలులేకుండా కొత్త పద్ధతిలో పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తాం. రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా రూపాయి లంచం లేకుండా రైతులకు కొరియర్ ద్వారా పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తాం. తెలంగాణను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తే బాగుపడుతామని, బంగారు చేపలాంటిదని దోపిడీ చేస్తున్నారని ప్రతి వేదికపై వాదించా.

-సీఎం కేసీఆర్

గోల్డ్‌స్టోన్ భూములను అప్పగించాలి..

ఘాంసిమియాగూడలోని గోల్డ్‌స్టోన్ భూములను రైతులకు అప్పగించాలి. ‘గోల్డ్ స్టోన్’ ఒక బోగస్ కంపెనీ. రైతులు సాగు చేసుకుంటున్న భూములను కబ్జా చేయడానికి యత్నిస్తున్నారు. బోగస్‌పత్రాలను తయారు చేసిన రెవెన్యూ అధికారులపై కేసులు నమోదు చేయాలి. భూములు సాగుచేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇచ్చి, వారికి రక్షణ కల్పించాలి...

- ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

2 లో



ఆందోళన చేస్తున్న అఖిలపక్ష నాయకులు

ఫార్మాకంపెనీని ఏర్పాటు చేయనివ్వం..



చర్చాగోష్ఠిలో మాట్లాడుతున్న మంత్రి శశిధర్ రెడ్డి

- కేటీఆర్ రియల్‌ఎస్టేట్ బ్రోకరా
- పచ్చని పొలాల్లో ప్రజారోగ్యాన్ని పాడు చేసే కంపెనీలు వద్దు
- ఫార్మాకంపెనీ విషయంలో శాసనసభ రికార్డులు చూడడం కోసం మహేశ్వరం, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేలు సిద్ధమా

-వివరాలు 7లో..

నిరుపేద మహిళలకు బతుకమ్మ ‘చీరలు’

- 4.03 లక్షలు పంపిణీ లక్ష్యం
- 18 ఏళ్లు పైబడిన మహిళలు అర్హులు
- గ్రామీణ ప్రాంతానికి వర్తించేలా ప్రణాళికలు
- మొత్తం ఆహార భద్రత కార్డులు : 5.18 లక్షలు
- గ్రామీణ : 4.20 లక్షలు, పట్టణ : 1.85 లక్షలు



-వివరాలు 7లో..

ఆకలి కేకలు..



ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆకలి కేకలు పెడుతున్నారు. మధ్యాహ్న భోజనానికి బ్రేక్ పడటంతో కాలే కడుపుతోనే క్లాసుల్లో కూర్చుంటున్నారు. తెలంగాణ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మధ్యాహ్నభోజన పథకం అధికారుల నిర్లక్ష్యంతో ఉడకటం లేదు. సర్కారు బడులకు పౌరసరఫరా శాఖ నుంచి బియ్యం సరఫరా కాకపోవడంతో నాలుగు రోజులుగా పొయ్యి వెలగడం లేదు. పాఠశాలలకు బియ్యం రాక ఆలస్యం కావడంతో ప్రతినెలా ఇదే సమస్య ఉత్పన్నమవుతోంది. దీంతో విద్యార్థులు ఇంటి నుంచి తెచ్చుకున్న భోజనం బాక్సులు తోటి స్నేహితులతో కలిసి తినాల్సిన పరిస్థితి ఏర్పడింది.





- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు
- సర్కారు బడుల్లో.. కరువైన ‘మధ్యాహ్నం’
- ఖాళీ కడుపులతో క్లాసులు వింటున్న పిల్లలు
- జామకాయలతో కడుపు నింపుకుంటున్న మరికొందరు
- మధ్యాహ్నం బ్రేక్‌తో .. ఇంటి నుంచే భోజనం
- వారం దాటినా బడులకు చేరని సన్నబియ్యం
- అరువు బియ్యంతో అవస్థలు పడుతున్న మధ్యాహ్నభోజన కార్మికులు
- కలెక్టర్ పట్టించుకోవాలని వేడుకోలు

-వివరాలు 2లో..

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు మినీ బస్సులు

ప్రారంభించిన ఎమ్మెల్యే

20 లో

280 లీటర్ల కల్తీ పాలు, ఆటో స్వాధీనం

ఇరువురికి రిమాండ్

3 లో



ఆందోళన చేస్తున్న అఖిలపక్ష పార్టీలు, రైతులు

గోల్డ్ స్టోన్ రైతులకు అప్పగించాలి..

శంషాబాద్ : ఘాంసిమియగూడలోని గోల్డ్‌స్టోన్ భూములను రైతులకు అప్పగించాలని కోరుతూ శంషా బాద్‌లో మంగళవారం అఖిలపక్ష నాయకులు, రైతులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ స్థానిక అంబేద్కర్‌చౌరస్తా లో ప్రారంభమై ఆర్టీసీ బస్టాండు, ఆర్బీనగర్, మధురా నగర్, బాంబే బిల్డర్స్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు సాగింది. అనంతరం అఖిలపక్ష పార్టీల నేతలు, రైతులు తహసీల్దారు కార్యాలయం ఎదుట బైటాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు మాట్లాడుతూ గోల్డ్‌స్టోన్ ఒక బోగస్ కంపెనీ అన్నారు. గోల్డ్‌స్టోన్ ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఘాంసిమియగూడ భూములను తరతరాల నుంచి స్థానిక రైతులు సాగుచేసుకుంటున్నారని తెలిపారు. ఈ భూములను కబ్జాచేయడానికి యత్నిస్తున్నారని చెప్పారు. బోగస్ పత్రాలను తయారుచేసిన రెవెన్యూ అధికారులు, వారికి సహకరించినవారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ ఇటువంటి వ్యవహారాలపై ముందు హడావిడి చేసి ఆ తరువాత నానుస్తాడని ఆరోపించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి భూపాల్ మాట్లాడుతూ బోగస్ కంపెనీల పేరుతో 500 ఎకరాలను గోల్డ్‌స్టోన్ ప్రసాద్ కబ్జా చేసేందుకు యత్నిస్తున్నాడన్నారు. పేదరైతులు ఎన్నో ఏళ్లుగా ఈ భూములను సాగు చేసుకుంటున్నారని చెప్పారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బుక్కా వేణుగోపాల్ మాట్లాడుతూ గోల్డ్‌స్టోన్ కంపెనీ చేసిన మోసాలతో ప్రభు త్వం స్పందించి ఎంతో మంది సబ్- రిజిస్ట్రార్‌లను సస్పెండ్ చేసిందన్నారు. కొంత మంది స్థానిక రాజకీయ నాయకులు, రెవెన్యూ అధికారులతో గోల్డ్‌స్టోన్ కంపెనీ కుమ్మక్కై భూములను లాక్కోవడానికి యత్నిస్తు న్నారని ధ్వజమెత్తారు. టీడీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గణేశ్‌గుప్తా మాట్లాడుతూ ఘాంసిమియగూడ రైతులకు అఖిలపక్ష నాయకులు మద్దతుగా ఉంటార న్నారు. అనంతరం గోల్డ్‌స్టోన్ కంపెనీ యజమానుల నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ రైతులు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మల్లేష్, విక్రం, హనుమంతు, వినయ్‌తో పాటు యాదయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి

పీఆర్టీయూ నిరంతర పోరాటం

ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి

కొందుర్గు : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ నిరంతరం పోరాటం చేస్తుందని ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైల్డ్‌కేర్ సెలవులను 90 రోజులు తీసుకొచ్చామని, జీపీఎఫ్ డైరెక్ట్‌గా ఇప్పిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు ఇప్పించడం జరిగిందనీ, రూ. 2 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు వైద్య ఖర్చుల కోసం పోరాటం చేశామని గుర్తుచేశారు. అనంతరం ఐడీకార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సర్వోత్తమ్‌రెడ్డి, పీఆర్టీయూ నాయకులు కేశవరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, గోవర్ధన్‌యాదవ్, శ్రీరాములు, చెన్నారెడ్డి, జగన్, శ్రీధర్‌రెడ్డి, కిష్టారెడ్డి, శేఖర్, చంద్రారెడ్డి, భాను ప్రకాశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకలి కేకలు..



ఇంటివద్ద నుంచి తెచ్చుకున్న బాక్సులను తింటున్న విద్యార్థులు

వారం రోజులుగా సర్కారు బడుల్లో పిల్లల ఆకలికేకలు వినిపిస్తున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండటంతో పిల్లలు మధ్యాహ్నం ఆకలితో అల్లాడిపోతున్నారు.. ఖాళీ కడుపులతో క్లాసులు వింటున్నారు. దీంతో పరిస్థితి దారుణంగా మారింది. మధ్యాహ్న భోజనానికి బ్రేక్ పడటంతో.. పిల్లలు డ్రాపౌట్ అయ్యే తలవకాశాలున్నాయని ఉపాధ్యాయ సంఘ నేతలు పేర్కొంటున్నారు. విద్యాశాఖాధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని పలువురు ఉపాధ్యాయులు వాపోతున్నారు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : బడుల్లో బియ్యం కొరత ఉందనే విషయాన్ని పంతుళ్లు స్వయంగా డీఈవో సత్యనారాయణరెడ్డికి తెలిపినా.. ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ప్రస్తుతం పరిస్థితి యథాతదంగానే కనిపిస్తుంది. జిల్లా కలెక్టర్ స్పందించి మధ్యాహ్న భోజానికి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. తెలంగాణ సర్కార్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మధ్యాహ్న భోజన పథకం అధికారుల నిర్లక్ష్యంతో అమలుకు నోచుకోవటం లేదు. పట్టించుకోవాల్సిన జిల్లా విద్యాధికారి, పౌరసరఫరాల అధికారులు పట్టించుకోవటం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో మొత్తం 2532



ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలున్నాయి. దాదాపు 54,8,559 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఒక విద్యార్థికి వంద గ్రాములు, ఆరు నుంచి పదో తరగతి వరు ఒక విద్యార్థికి 150 గ్రాముల బియ్యాన్ని అందజేస్తుంది. ప్రతి నెలా దాదాపు 3325.95 కింటాళ్ల బియ్యాన్ని సర్కారు బడులకు కేటాయిస్తున్నారు. గత విద్యాసంవత్సరంలో ఎదురైన సన్నబియ్యం కొరత సమస్య మళ్లీ ఉత్పన్నమైంది. ప్రతి నెలా బడులకు బియ్యం సరఫరాలో తీవ్ర జాప్యం జరుగుతోంది. సర్కారు బడుల్లో బియ్యం అయిపోవటంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు పక్కనున్న బడుల నుంచి అరువు తెచ్చుకుంటున్నారు. అరువు తెచ్చుకున్న బడుల్లో కూడ బియ్యం కొరత నెలకొంది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రగనర్ మండలం మణికొండలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో ఈనెల 3వ తేదీ నుంచి మధ్యాహ్న భోజనం వండటం లేరు. మహిళార్ దేవరంపల్లి పాఠశాలలో గత నాలుగు రోజులుగా పొయ్యి వెలగటం లేదు. అలాగే పద్మశాలిపురం, నార్సింగి, అత్తాపూర్, హైదర్‌గూడలో రెండు రోజులుగా మధ్యాహ్నం భోజానికి బేక్ పడింది. రాజేంద్రనగర్‌లో మంగళవారం మధ్యాహ్నం వంట నిర్వహించలేరు. శివరాంపల్లి ఉన్నత పాఠశాలలో గత వారం రోజులుగా మధ్యాహ్నం నిలిచిపోయింది. గండిపేట మండలంలో సుమారు 20 పాఠశాలలు ఉండగా 15 పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు కావటం లేదు. ప్రతి నెలా మధ్యాహ్నం'కు అవసరమైన బియ్యం బడులకు సరఫరా చేయటంలో తీవ్ర ఆలస్యం చేస్తుండటంతో ఇతర పాఠశాలల నుంచి బియ్యంను బదలు తెచ్చుకుంటున్నారు. ప్రతినెలా మొదటి వారంలో ఇదే పరిస్థితి నెలకొంటుంది. పాఠశాలలకు మొదటి వారంలో బియ్యం కోసం పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. బియ్యం రాక కోసం వంట నిర్వహకులు ఎదురుచూస్తున్నారు. బడుల్లో మధ్యాహ్నం లేక పోవటంతో కొంత మంది పిల్లలు ఇంటి నుంచి పాఠశాలకు టిఫిన్ బాక్స్‌లు తెచ్చుకుంటున్నారు.

ఆకలి వేసినప్పుడు నీళ్లు తాగుతున్నాను.



ఆకలి వేసినప్పుడు నీళ్లు తాగుతున్నాను . మధ్యాహ్నంఆకలిి వేస్తుంది. ఆకలితోనే క్లాసులు వింటున్నాను. ఉదయం ఇంటి వద్ద తిని వచ్చినా.. మధ్యాహ్నం వరకు ఆకలేస్తుంది. మద్యాహ్నం భోజనం పెట్టేలా చూడాలి.

కె. మధుకర్, 9వ తరగతి

ప్రతి నెలా ఇదే పరిస్థితి..



బియ్యం సరఫరాలో ప్రతి నెలా ఆలస్యం జరుగుతుంది. పట్టించుకోవాల్సిన అధికారులు పట్టించుకోవటం లేదు. దీంతో పేద పిల్లలు మధ్యాహ్నం పస్తులుంటున్నారు. రంగారెడ్డి జిల్లాలోని అనేక పాఠశాలల్లో బియ్యం కొరత నెలకొంది. బియ్యం కొరత ఉన్న పాఠశాలలకు వెంటనే బియ్యంను అందించాలి. మధ్యాహ్న భోజనాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. అడ్వాన్స్‌గా బడులకు బియ్యం విడుదల చేయాలి. పేద పిల్లలకు రుచికరమైన భోజనం అందించాలి. ప్రతి నెలా ఇలా పిల్లల కడుపు మార్చడం మంచిది కాదు.

మాణిక్యరెడ్డి, యుటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

నిత్యపూజలతో అలరారుతున్న బ్రహ్మగిరి క్షేత్రం



చేవెళ్ల రూరల్ : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని బ్రహ్మగిరి క్షేత్రంలో నెలకొనిఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో సిద్దయ్య, విశ్వకర్మ, గాయత్రీ మాత, గణపతి విగ్రహాలతో పాటు గుడి బయట ఆంజనేయస్వామి, జంట నాగదేవతల విగ్రహాలను నెలకొల్పి భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. ఈ క్షేత్రం భక్తులతో నిత్య పూజలందుకుంటోంది. మహిమాన్వితమైనదిగా భక్తుల నమ్మకం. కాలజ్ఞానం రచించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయాన్ని నెలకొల్పేందుకు విశ్వబ్రాహ్మణులు దాతల సహాయంతో గుడి నిర్మాణం పూర్తి చేశారు. ఈ దేవాలయంలో ప్రతి సోమ, శుక్ర, గురువారాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. దేవాలయ ప్రాంగణంలోఉన్న శ్రీ గాయత్రీ మాతకు ప్రతి గురువారం మహిళలు పెద్దఎత్తున కుంకుమార్చనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామికి మొక్కితే కోరికలు తీరతాయని భక్తుల నమ్మకం. ఈ దేవాలయానికి చేవెళ్ల ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, మహిళలు నిత్యం వస్తుంటారు. ఈ క్షేత్రాన్ని దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకోవాలని దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వి. లింగాచారి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఉద్యోగపర్వం

సీనియారిటీని బట్టి ఉపాధ్యాయులకు

పదోన్నతులు కల్పించాలి

● **పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చేవెళ్ల స్వామి**



చేవెళ్ల రూరల్ : ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వర్తించాలి. సర్వీస్ రూల్స్‌పై కోర్టు స్టే ఇవ్వడాన్ని ప్రభుత్వ ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నారు. సీనియారిటీని బట్టి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి. అర్హత కలిగిన ఉపాధ్యాయుడికి జూనియర్ కళాశాల లెక్చరర్‌గా పదోన్నతి కల్పించాలి. ప్రతి పాఠశాలకు కంప్యూటర్‌లను ఏర్పాటు చేయడంతో పాటు కంప్యూటర్ బోధకుడిని నియమించాలి. స్థానిక సంస్థల్లో పని చేసే ఉపాధ్యాయ పోస్టులకు లోకల్ క్యాడర్ పోస్టులుగా రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా ఆర్గనైజేషన్ చేసేందుకు ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తవు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

అంతర్ రాష్ట్ర దారి దోపిడి ముఠా అరెస్టు

షాద్‌నగర్‌రూరల్: షాద్‌నగర్ పోలీస్ సబ్ డివిజన్‌లో ఆరు నెలల నుంచి దారి దోపిడీకి పాల్పడుతున్న ముఠాను షాద్‌నగర్ పోలీసులు అరెస్టు చేసి మంగళవారం రిమాండ్‌కు పంపించారు. షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్ దోపిడీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. మహారాష్ట్రలోని సంగ్లీ జిల్లా మేరాజ్ నియోజకవర్గంలోని హిరండోల్ గ్రామానికి చెందిన భరత్ బస్వరాజ్ బోస్లే, బదల్ బస్వరాజ్ బోస్లే, సింహాద్రి బస్వరాజ్ బోస్లే, కిట్టుకూలే ముఠాగా ఏర్పడి దారి దోపిడీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. 44వ జాతీయ రహదారిపై లారీలను నిలిపివుంచి నిద్రిస్తున్న డ్రైవర్ల వద్ద నుంచి డబ్బులు దొంగిలించుకుపోయే వారని తెలిపారు. అలాగే ముఠాలో ఒకరు చీర కట్టుకొని రోడ్డు పక్కన నిలబడి టార్చిలైట్ వేసి లారీలను ఆపేవారని తెలిపారు. మిగతా వారు రోడ్డు పక్కన పొదల్లో దాక్కొని డ్రైవర్ లారీ నిలిపిన వెంటనే మిగతా వారు వచ్చి డ్రైవర్‌ను పొదల్లోకి లాక్కెళ్లి దోచుకునేవారని తెలిపారు. ముఠాకు సంబంధించిన మహిళలు పగలంతా దుప్పట్లు విక్రయిస్తారని తెలిపారు. పురుషులు రాత్రి వేళల్లో దోపిడీలకు పాల్పడతారని వివరించారు. ఇటీవల కేశంపేట రోడ్డు పక్కన ఉన్న యమ్మీ బేకరీ సమీపంలో తుపాను వాహనాన్ని ఆపి డ్రైవర్ వద్ద లక్ష రూపాయలు దోచుకెళ్లినట్లు తెలిపారు. అలాగే చింత గూడ గ్రామానికి చెందిన చిరంజీవి అనే వ్యక్తి షాద్‌నగర్ నుంచి గ్రామానికి వెళ్తుండగా దోపిడీకి పాల్పడినట్లు చెప్పారు. ముఠా సభ్యుల తండ్రులు కూడా దొంగతనాలు చేసేవారని, తమ పిల్లలకు కూడా వారసత్వంగా దొంగతనాలు నేర్పుతారని వివరించారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్

పట్టుబడిన దోపిడీ దొంగలలో ముగ్గురు సొంత అన్నదమ్ములు కాగా మరొకరు వాళ్ల బావమరిది అని తెలిపారు. దోపిడీ దొంగలు భువనగిరి, చౌటుప్పల్, భూత్పూరు తదితర చోట్ల కూడా దొంగతనాలకు పాల్పడినట్లు వివరించారు. శంషాబాద్ డీసీపీ పర్యవేక్షణలో ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసచారి, ఎస్ఐ దాసు, ఐడీ పార్టీ పోలీసులు శేఖర్, శివ, రవీందర్ నాయక్, శ్రీనివాసులు కేసును త్వరగా చేదించేందుకు కృషిచేసినట్లు తెలిపారు.

280 లీటర్ల కల్తీ పాలు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ మల్లారెడ్డి.. వెనకాల నిందితులు

ఇబ్రహీంపట్నం: 280 లీటర్ల కల్తీ పాలు, ఓ ఆటోను ఇబ్రహీంపట్నం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి ఇద్దరు నిందితులను మంగళవారం రిమాండ్‌కు పంపారు. ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ ఎస్.మల్లారెడ్డి వివరాలు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మొగుల్లవంపు గ్రామానికి చెందిన మూడెడ్ల యాదగిరిరెడ్డి (46), డ్రైవర్ చందూరి మల్లేష్ (26) టాటా ఏస్ ఆటో (నెం.టీఎస్ 08 యుబి 5381)లో మొగుల్లవంపు నుంచి హైదరాబాద్‌కు పాలు తీసుకెళ్తుండగా మంగళవారం ఉదయం ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై ఈ ఆటోను తనిఖీ చేయగా 280 లీటర్ల యాసిడ్ కలిసిన పాలు పట్టుబడ్డాయి. ఏడు క్యాన్లలో ఈ పాలను తరలిస్తున్నారు. విచారణ చేయగా యాదగిరిరెడ్డి ఇంట్లో హైడ్రోజన్ పెరాక్సైడ్ బాటిల్ పట్టుబడింది. ఈ కల్తీ పాల శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపుతున్నట్లు చెప్పారు. ఆటోను సీజ్‌చేసి పై ఇరువురిపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు చెప్పారు. ఈ యాసిడ్ నగరంలోని సైదాబాద్ నుంచి తీసుకున్నట్లు తెలిసిందని ఈ విషయమై దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. యాసిడ్ విక్రయించిన వ్యాపారి ఎవరనేది ఆరా తీస్తున్నామని దోషిగా తేలితే అతనిపై కూడా కేసు నమోదు చేస్తామని ఏసీపీ తెలిపారు. సమావేశంలో సీఐ వాసం స్వామి, ఎస్సై డి.విజయ్ ఉన్నారు.

'రాజీవ్ స్వగృహ' ధరలపై అసంతృప్తి!

- తగ్గిస్తేనే కొనుగోలు చేస్తామంటున్న ఉద్యోగులు
- ధరలు తగ్గించేది లేదంటున్న సర్కార్
- సీఎం నిర్ణయం కోసం ఎదురు చూపు

హైదరాబాద్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ స్వగృహ ఇళ్ల విషయంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలపై ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ధరలను మరింత తగ్గిస్తేనే కొనుగోలు చేస్తామని ఇప్పటికే కొందరు ఉద్యోగులు ప్రకటించారు. రాజీవ్ స్వగృహ ఇళ్ల ధరలను తగ్గించాలని టీఎన్జీవో సంఘం నాయకులు హౌసింగ్ శాఖ అధికారులకు ఇప్పటికే వినతి పత్రాన్ని ఇచ్చారు. అయితే స్వగృహ ఇళ్లు నిర్మించిన బండ్లగూడలో మొదటి దశలో 2245, పోచారంలో 1474 ఫ్లాట్లను అమ్మాలని సర్కార్ నిర్ణయించింది. బండ్లగూడలోని ఫ్లాట్లలో నిర్మాణం పూర్తైన వాటికి చదరపుటడుగుకు రూ.1,900 చొప్పున, పూర్తిగా నిర్మాణం కాని ఫ్లాట్లను రూ. 1,700 చొప్పున, పోచారంలోని ఫ్లాట్లను చదరపుటడుగుకు రూ.1,700, అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఫ్లాట్లకు రూ.1,500 చొప్పున విక్రయించాలని నిర్ణయించింది. కాగా ఈ రెండు ప్రాజెక్టుల్లోనూ గృహ నిర్మాణం జరిగి పదేళ్లు కావొస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలు తమకు భారమేనని ఉద్యోగులు అంటున్నారు. పోచారం నగరానికి చాలా దూరంలో ఉందని, అక్కడి నుంచి తాము పనిచేసే కార్యాలయాలకు చేరడానికి చాలా సమయం పడుతుందని అంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలు అధికంగా ఉన్నాయని, వాటిని తగ్గించాలని ఉద్యోగులు కోరుతున్నారు. మరోవైపు.. ధరల విషయంలో వెనక్కి తగ్గేది లేదని రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ అధికారులు చెబుతున్నారు. ఈ నెలాఖరులో ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ ప్రారంభిస్తున్నామని పేర్కొంటున్నారు. అయితే.. ధరల విషయంలో తుది నిర్ణయం సీఎం కేసీఆర్‌దేనని అధికారులు చెబుతుండగా.. దాని కోసం ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు.

విద్యుదాఘాతంతో కాంట్రాక్ట్ ఉద్యోగి మృతి

ఆదిభట్ల: విద్యుదాఘాతంకు గురై వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొంగర కలాన్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఆదిభట్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గోవిందరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపట్నం మండలం కొంగరకలాన్ గ్రామానికి చెందిన లట్టుపల్లి అశోక్ రెడ్డి (47) విద్యుత్ శాఖలో కాంట్రాక్టు ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు. కాగా మంగళవారం ఉదయం కొంగర కలాన్ గ్రామంలో వ్యవసాయ బావి వద్ద విద్యుత్ మరమత్తులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందడన్నారు. గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం సివిల్ ఆస్పత్రికి తరలించి శవ పరీక్ష అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇటీవల ప్రభుత్వం అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణలో అశోక్ రెడ్డి పేరు ఉండటంతో జీవితంలో స్థిర పడే సమయంలోనే ఇలాంటి దుర్ఘటన జరగడంతో గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి. ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయం అందజేయడానికి ఉన్నతాధికారులు హామి ఇచ్చినట్టు తెలిపారు.

'ఆన్‌లైన్' పహణీల పరిశీలన



ఈ-పాస్ మిషన్‌ను పరిశీలిస్తున్న జేసీ

ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ సుందర్ అబ్నార్ మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్‌ను సందర్శించారు. రైతులను కలిసి రెవెన్యూ సమస్యలను తెలుసుకున్నారు. తండ్రులు చనిపోయిన సందర్భంలో వారసుల పేరిట పట్టా మార్పిడి చేస్తూ రెవెన్యూ రికార్డుల్లో ఆన్‌లైన్ పహణీలు అప్‌డేట్ చేస్తున్నందున వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ 48 మంది పట్టాదారులు చనిపోయినందున వెంటనే వారసుల పేరున పట్టా మార్పిడి చేసినట్లు తహసీల్దారు వెంకటరెడ్డి చెప్పారు. అలాగే రేషన్ షాపును తనిఖీ చేశారు. ఈ-పాస్ విధానంతో లబ్ధిదారులకు సరుకులు ఇస్తున్న తీరు ఈ-పాస్ పనితీరును పరిశీలించారు. ఆన్‌లైన్ పహణీల ప్రక్రియ వేగవంతంగా జరుగుతున్నందున ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. జేసీ వెంట ఇబ్రహీంపట్నం ఆర్డీవో మధుకర్‌రెడ్డి ఉన్నారు.

విద్యుదాఘాతంతో ఇంట్లో మంటలు.. రూ.40 వేల ఆస్తినష్టం

కందుకూరు: ఓ ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి రూ.40వేల విలువ గల ఆస్తి నష్టం జరిగిన సంఘటన కందుకూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన సమాచారం మేరకు మండల కేంద్రంలో నివాసం ఉంటున్న పూసల వెంకటయ్య ఇంట్లో మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా మంటలు వచ్చాయి. దీనిని గమనించిన అతని కుటుంబీకులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నం చేశారు. మంటలను ఆర్పే సరికి ఇంట్లో నిల్వ ఉన్న రూ. 20వేల నగదుతో పాటు మరో 20వేల విలువ గల విలువైన వస్తువులు మంటల్లో పూర్తిగా దగ్ధమయ్యాయన్నారు. ఈ విషయాన్ని కందుకూరు పోలీసులకు సమాచారం అందించారు.

టోల్‌ప్లాజా దాడిలో ఐదుగురు ముద్దాయిలకు బెయిల్ మంజూరు

- ఏ-1కు దక్కని బెయిల్

కల్వకుర్తి అర్బన్: కడ్తాల్ వద్ద టోల్‌గేట్ సిబ్బందిపై దాడికి పాల్పడిన కేసులో ఆరు మంది ముద్దాయిల్లో 5మందికి బెయిల్ మంజూరైంది. కల్వకుర్తి పట్టణంలోని మున్సిఫ్ కోర్టు మేజిస్ట్రేట్ మంగళవారం ఏ-1 అరుణ్‌కుమార్‌రెడ్డికి బెయిల్ పిటిషన్ నిరాకరిస్తూ రిమాండ్‌లో ఉన్న ఐదు మంది ముద్దాయిలకు బెయిల్ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లాకు చెందిన ఓ అధికార పార్టీ నేత కుమారుడు తన స్నేహితులతో కలిసి కారులో వెళ్తుండగా టోల్‌ప్లాజా వద్ద టోల్ ఫీజ్ కట్టకుండా వెళ్తున్న వాహనాన్ని నిలిపినందుకు స్నేహితులతో కలిసి సూపర్‌వైజర్ మహేష్‌పై దాడికి పాల్పడ్డారు. ఈ విషయంతో అతనిపై కడ్తాల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఏ-1అరుణ్‌రెడ్డి, నిషిత్, సాయితేజరెడ్డి, మనీష్‌గౌడ్, సాయికుమార్, అనిరుధ్‌గౌడ్‌లను ఈ నెల 1 న అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా... న్యాయమూర్తి 11 రోజుల పాటు రిమాండ్ విధించారు. దీంతో ముద్దాయిలు కల్వకుర్తి సబ్‌జైలులో ఉన్నారు. వారి తరుపున కోర్టులో బెయిల్ పిటిషన్ వేయగా, విచారించిన న్యాయమూర్తి ఏ-1 అరుణ్‌కుమార్‌రెడ్డి బెయిల్‌ను తిరస్కరించి మిగిలిన ఏ-2 నిషిత్, ఏ-3సాయితేజరెడ్డి, ఏ-4మనీష్‌గౌడ్, ఏ-5 సాయికుమార్, ఏ-6అనిరుధ్‌గౌడ్‌లకు బెయిల్ మంజూరు చేశారు.

కోనేరులో పడి వ్యక్తి మృతి

షాద్‌నగర్‌రూరల్: ఫరూఖ్‌నగర్ మండలం రామేశ్వరం దేవాలయం ఆవరణలో ఉన్న కోనేరులో పడి వ్యక్తి మృతి చెందినట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసచారి తెలిపారు. మండల పరిధిలోని మధురాపూర్ గ్రామానికి చెందిన జంగయ్య(31) ఈనెల 7న ఇంటి నుంచి వెళ్లినట్లు తెలిపారు. మంగళవారం కోనేరులో పడి మృతిచెందినట్లు తెలిపారు. మృతుని అన్న బుచ్చయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎస్‌వోటీ పోలీసుల దాడులు

శంషాబాద్: మండల కేంద్రంలోని మిషన్‌కాంపౌండ్‌లో నకిలీ ఖుర్ఖురే,పాపడాలు తయారుచేసే కేంద్రంపై మంగళవారం స్పెషల్ ఆపరేషన్ టీం (ఎస్‌వోటీ) పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో దాదాపు రెండు లక్షల రూపాయల విలువచేసే వస్తువులను, రెండు మిషన్లు, మూడు కెమికల్ రంగు డబ్బాలు, 15 ఖురే ఖురే సంచులను సీజ్ చేశారు. బేగంబజార్ హైదరాబాద్‌కు చెందిన మహ్మద్‌ఇర్ఫాన్ (35) మిషన్ కాంపౌండ్‌లో అక్రమంగా స్థావరం ఏర్పాటు చేసి ఈ కేంద్రం నడుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. తయారు చేసిన వస్తువులన్ని ప్రామాణికంగా లేవని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని చెప్పారు. పిండిలో పురుగులు ఉన్నాయని, వర్కర్లు సరిన పద్దతిలో వాటిని తయారు చేయడంలేదని తెలిపారు. ఈ కేంద్రం నడుపుతున్న ఇర్ఫాన్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

'ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియజేయాలి'

శంకర్‌పల్లి: కేంద్ర ప్రభుత్వం అమలు చేయుచున్న సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త ప్రజలకు తెలియజేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. శంకర్‌పల్లి అతిథి గృహంలో మంగళవారం బీజేపీ మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల కోసం పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రకాశ్, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలతో ఆర్థికంగా లబ్ధిపొందాలి

● ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి

చేవెళ్ల రూరల్/షాబాద్: తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం వర్తిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం చేవెళ్ల మండల పరిషత్తు కార్యాలయంలో మండలంలోని 24 మందికి కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం చెక్కులను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకునేందుకే ప్రభుత్వం రూ. 75 వేల 116 చెక్కులను అందిస్తుందని చెప్పారు. సీఎం కేసీఆర్ మనసున్న మహరాజు అని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ గోపీరామ్, జూనియర్ అసిస్టెంట్ ప్రేమ్‌కుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, షాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింగ్‌రావు, గుండాల సర్పంచ్ పుష్పగణేశ్ తదితరులు ఉన్నారు.


చేవెళ్లలో చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి మంగళవారం కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద ప్రజలను అదుకునేందుకే ప్రభుత్వం ఈ పథకాల్ని ప్రవేశపెట్టిందన్నారు. మండలంలో 14 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ప్రభుత్వ పథకాలను పకదారి పట్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కలాణ్యలక్ష్మి, షాదీముబారక్ చెక్కులలో అవకతవకలు జరిగినట్లు తమ దృష్టికి వచినట్లు తెలిసిందని తెలిపారు. ఈ విషయంలో స్థానిక తహసీల్దార్ అజీజ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సహకార సంఘం చైరన్ పట్నం అవినాష్‌రెడ్డి, సర్ధార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శేరిగూడెం వెంకటయ్య, జడ్పీటీసీ లక్ష్మి, పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌రావు, సర్పంచ్‌లు వెంకట్‌యాదవ్, మద్దూరి మల్లేష్, మల్లారెడ్డి, యాదగిరి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ చంద్రశేఖర్ ఎంపీడీవో పద్మావతి, తహసీల్ధార్ అజీజ్, నాయకులు పాల్గొన్నారు.


నష్టం చేసిన పంటను చూపిస్తున్న రైతు

మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన అడవి పందులు

చేవెళ్ల రూరల్ : ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు అడవి పందులు నష్టం కల్గిస్తున్నాయి. దీంతో రైతు బోరు మంటున్నాడు. చేవెళ్ల గ్రామానికి చెందిన గుడిసె పెంటయ్య తనకు ఉన్న రెండు ఎకరాలలో మొక్కజొన్న పంటను సాగు చేశాడు. అయితే పంట ఏపుగా వచ్చి మొక్కబుట్టలు సైతం వచ్చాయి. కాగా అడవిపందుల గుంపులు ఒక్కసారిగా రాత్రుల్లో మొక్కజొన్న పంటపొలంలోకి దూరి పంటను తెల్లవారే సరికి పూర్తిగా తొక్కి మొక్కబుట్టలను తినేశాయి. రోజుమాదిరిగానే పొలంకు వెళ్లిన రైతు పెంటయ్య పంటంతా పడిపోయి ఉండటంతో బోరున విలపించాడు. ఎకరాకు 20 వేల పెట్టుబడి పెట్టి పంటను సాగు చేస్తే అడవి పందులు మొక్కజొన్న పంటను పూర్తిగా నష్టం కల్గించాయని వాపోయాడు. ఈ విషయం తెలుసుకుని చేవెళ్ల ఎంపీటీసీ-1 స్వరూప రాములు మొక్కజొన్న పంటను పరిశీలించి రైతును ఓదార్చారు. ప్రభుత్వం రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు.


ఎంపీడీవో కార్యాలయంలో రిజిష్టర్ పరిశీలిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలెయాదయ్య

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల రూరల్ : ప్రభుత్వ అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని చేవెళ్ల ఎమ్మెల్యే కాలెయాదయ్య తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం చేవెళ్ల ఎంపీడీవో కార్యాలయాన్ని ఎమ్మెల్యే కాలెయాదయ్య ఆకస్మికంగా సందర్శించారు. ఆ సమయంలో ఎంపీడీవో రత్నమ్మ లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి ఈవోఆర్డీ శారదను పిలిపించి అధికారులు, సిబ్బంది సకాలంలో వస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ఈ తనిఖీలో ఈవోఆర్డీ శారదతో పాటు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, నైట్‌వాచ్‌మెన్ శోభ మాత్రమే ఉన్నారు.

భారతీయ జనతా యువమోర్చా నూతన కార్యవర్గం

శంకర్‌పల్లి: మండల భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. శంకర్‌పల్లి అతిథిగృహంలో మంగళవారం బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎంపికయింది. ప్రధాన కార్యదర్శిగా రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా పి. శ్రీనివాస్‌రెడ్డి, రాజు, బీర్ల సురేష్, కార్యదర్శిగా మహేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ప్రశాంత్‌రెడ్డి, మల్లేశం, మహేందర్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నూతన అధ్యక్షుడుగా ఎంపికయిన శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ యువమోర్చా సంఘ అబివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనను ఎంపిక చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.


నియామక పత్రం అందుకుంటున్న శ్రీనివాస్‌రెడ్డి

ఎంపీపీ బాల్‌రాజ్‌ను పరామర్శించిన మంత్రి మహేందర్‌రెడ్డి

చేవెళ్ల రూరల్ : అనారోగ్యంతో బాధపడుతూ నగరంలోని కాంటినెంటల్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న చేవెళ్ల ఎంపీపీ బాల్‌రాజ్‌ను రవాణా మంత్రి మహేందర్‌రెడ్డి పరమర్శించారు. మంగళవారం మధ్యాహ్నం నగరంలోని కాంటినెంటల్ ఆసుపత్రికి వెళ్లి ఎంపీపీ బాల్‌రాజ్ ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి వర్గాలతో, ఆయన కుమారులు యాదగిరి, వెంకటేశ్‌లతో అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీకి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులకు మంత్రి మహేందర్‌రెడ్డి ఆదేశించారు. ప్రజలతో నిరంతరం మమేకమయ్యే బాల్‌రాజ్‌ను ఆరోగ్యం మీద దృష్టి ఉంచాలని సూచించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

'పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి'

శంకర్‌పల్లి: ఉపాధ్యాయ ఉద్యోగులకు పాత పింఛన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి డిమాండు చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఆయన మంగళవారం నగరంలోని ముఖ్యమంత్రి నివాసమైన ప్రగతి భవన్‌కు ఉత్తరం వ్రాశారు. కార్యక్రమంలో మండల ఎస్టీఎప్ ప్రధాన కార్యదర్శి తదితరులు ఉన్నారు.

'జీవో నెం114ను తప్పక అమలు చేయాలి'


జీవో 114కు సంబంధించిన వివరాలను ఇవ్వాలని ఆర్‌టీఐ కింద దరఖాస్తు చేస్తున్న దృశ్యం

షాబాద్ : జీవో నెం114ను తప్పక అమలు చేయాలని జిల్లా ఆర్‌టీఐ సెల్ జాయింట్ కన్వీనర్ కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిల్లో జీవో నెం 114కు సంబంధించిన వివరాలను ఇవ్వాలని ఆర్‌టీఐ కింద దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హెఆర్‌ఏ పొందుతున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పని సరిగా వారు ఉద్యోగం చేస్తున్న గ్రామంలోనే నివాసం ఉండాలని అన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు వచ్చి 3 గంటలకు వెళ్లిపోయే విధానాన్ని మార్చుకోవాలన్నారు. లేని పక్షంలో ప్రజల నుంచి ప్రతిఘటనను ఎదుర్కోవల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మొక్కలను సంరక్షించాలి'

● జిల్లా మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు

షాబాద్ : మొక్కలను సంరక్షించే బాధ్యతను అందరు తీసుకోవాలని జిల్లా మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చర్లగూడ గ్రామంలోని పాఠశాలలో హరిత హారంలో భాగంగా మొక్కలను నాటారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు హరితహారంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తే వారు వారి తల్లిదండ్రులకు అర్థమయ్యే విధంగా తెలియజేస్తారన్నారు.

'డిసెంబర్ చివరి నాటికి మిషన్ భగీరథ ద్వారా నీరు'

షాబాద్ : డిసెంబర్ చివరి నాటికి గ్రామాలలో మీషన్‌భగీరథ ద్వారా నీరు అందిస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు ముద్దెంగూడ, గొల్లూరిగూడ గ్రామాలలో మిషన్ భగీరథలో భాగంగా నిర్మిస్తున్న తాగునీటి వాటర్ ట్యాంకుల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పట్నం అవినాష్‌రెడ్డి, సర్ధార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శేరిగూడెం వెంకటయ్య, జడ్పీటీసీ లక్ష్మి, పార్టీ అధ్యక్షుడు నర్సింగ్‌రావు, సర్పంచ్‌లు వెంకట్‌యాదవ్, మద్దూరి మల్లేష్, మల్లారెడ్డి, యాదగిరి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ చంద్రశేఖర్ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ రాజేష్, ఎంపీడీవో పద్మావతి, నాయకులు మాతీన్, రాజేందర్‌గౌడ్, ఆరిష్, ఆయూబ్, నర్సింహారెడ్డి, మదన్‌గుప్త, అన్వర్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం అందించాలని తహసీల్దార్‌కు వినతి

చేవెళ్ల రూరల్ : మండలంలోని కేసారం గ్రామానికి చెందిన పలువురికి రేషన్ కార్డులు కట్ కావడంతో రేషన్ బియ్యం రావడం లేదని పలువురు కేసారం గ్రామస్థులు మంగళవారం తహసీల్దార్ గోపీరామ్‌కు వినతిపత్రం అందించారు. రేషన్ కార్డులు కట్ చేయడంతో బియ్యం వెంటనే ఇప్పించాలని గ్రామస్థులు కోరారు. దీంతో స్పందించిన తహసీల్దార్ వెంటనే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు గోపాల్‌రెడ్డి, రాంగౌడ్, రాములు, దయానందర్, శివరాజ్, అభినందన్ రెడ్డి తదితరులు ఉన్నారు.


తహసీల్దార్ గోపీరామ్‌కు వినతిపత్రం అందిస్తున్న కేసారం గ్రామస్థులు

'తల్లిపాలే పిల్లలకు ఆరోగ్యకరం'

చేవెళ్ల రూరల్ : తల్లిపాలు పిల్లలకు ఆరోగ్యకరమైనవని న్యాలట సర్పంచ్ శ్రీశైలం తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని న్యాలట గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. అలాగే చేవెళ్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో కూడా తల్లిపాల వారోత్సాలను చేశారు.


మొక్క నాటుతున్న ఆంజనేయులు తదితరులు

ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మందుల నిల్వలను, రికార్డులను పరిశీలించారు. వైద్య సేవలపై రోగులతో ఆరా తీశారు. తనిఖీ సమయంలో డాక్టర్ లలిత, పలువురు సిబ్బంది అందుబాటులో లేరు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే సిబ్బందికి సూచించారు. - (మాడ్గుల)



వర్గీకరణ సాధించే వరకు విశ్రమించం



కడ్తాలలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

- కడ్తాలలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన
- భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు

కడ్తాల్ : ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు ఉద్యమం ఆగదని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఉద్ఘాటించారు. వర్గీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ కడ్తాలలో మంగళవారం నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని 11 గ్రామ పంచాయతీల నుంచి ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదింపజేయాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగలను పట్టించుకోవడం లేదని వర్గీకరణ సాధనకు పక్షం రోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వంలో చలనం లేదని మండి ఎద్దారు. అఖిల పక్షాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి తీసుకుపోయి కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రవికుమార్‌కు అందజేశారు. ఎమ్ఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు దాసు, ఇంచార్జి లక్ష్మణ్, నాయకులు నర్సింహ, మహేశ్, శేఖర్, రమేశ్, రామచంద్రయ్య, రాములు, శివ, మల్లేశ్, ఆనంద్,యాదగిరి, రామకృష్ణ, లక్ష్మయ్య, కుమార్, పవన్‌కుమార్, వివిధ గ్రామాల ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా విజయకృష్ణ


నియామకపత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానంద చారి

ఆమనగల్లు : విశ్వబ్రాహ్మణ సంఘం మండల కన్వీనర్‌గా పట్టణానికి చెందిన తల్లోజు విజయకృష్ణ నియమితులయ్యారు. కాటేదాన్‌లోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ఆవరణలో మంగళవారం నిర్వహించిన జిల్లా సమావేశంలో ఈ మేరకు విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పసునూరి బ్రహ్మానంద చారి, కోశాధికారి పులిగిల్ల రంగాచారి, జిల్లా కన్వీనర్ పులిగిల్ల శ్రీనివాసాచార్యులు విజయకృష్ణకు నియామకపత్రాన్ని అందజేశారు. తనను నియమించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు, సహకరించిన నేతలకు విజయకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

పనిముట్ల ప్రదర్శనకు తరలిన నాయీబ్రాహ్మణులు


తరలుతున్న సంఘం నాయకులు

ఆమనగల్లు : హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్ట్ సమీపంలోని ప్యాలెస్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాయీ బ్రాహ్మణుల పనిముట్ల ప్రదర్శనకు ఆమనగల్లు పట్టణం నుండి మంగళవారం నాయీబ్రాహ్మణులు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. ఉదయం పట్టణంలో నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి కానుగుల దశరథం, మండల అధ్యక్షుడు పెరికేటి యాదయ్య ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాలలో వారు హైదరాబాద్ తరలివెళ్లారు. నవీన క్షౌరశాలల ఏర్పాటులో అందరికి అవకాశం కల్పించి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం ప్రభుత్వ పథకాలలో నాయీబ్రాహ్మణులకు పెద్దపీట వేయాలని ఈ సందర్భంగా దశరథం, యాదయ్యలు కోరారు. హైదరాబాద్ తరలినవారిలో సంఘం నాయకులు అంజయ్య, రమేశ్, కానుగల గణేశ్,రవి, యాదగిరి, జంపుల సురేశ్, వీరేశ్, అశోక్, నాగేశ్, శివ, బాలు, రాజు తదితరులు ఉన్నారు.

రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

మాడ్గుల : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువతీ, యువకులు ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీపీ జైపాల్ నాయక్, ఎంపీడీవో ఫారుక్‌హుస్సేన్‌లు కోరారు. రుణాలు పొందగోరే అభ్యర్థులు ఈనెల 15 వరకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

పొంచివున్న ప్రమాదం

తలకొండపల్లి : మండల పరిధిలోని వెంకట్రావ్‌పేట గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు విద్యుత్ తీగలు చెట్టుకు తగులుతూ ప్రమాదభరితంగా మారాయి. ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులకు పలుమార్లు తెలిపినా ఫలితం లేకపోయిందని, విద్యుత్ అధికారులు సైతం పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తీగలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

పత్యనాయక్ సేవలు అభినందనీయం

గిరిజన సంఘం నాయకుడు జయరామ్‌నాయక్

ఆమనగల్లు : బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేనావత్ పత్యనాయక్ జన్మదిన వేడుకలు పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో గిరిజన, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. గిరిజన సేవా సంఘం మండల అధ్యక్షుడు జయరామ్‌నాయక్, చిన్నారులతో కలిసి కేక్‌కట్‌చేసి ప్రజలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రవోలు మహేశ్, శ్రీనునాయక్, గణేశ్‌నాయక్, పవన్, శ్రీకాంత్ నాయక్, సురేశ్, శివ పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న నాయకులు

మొక్కల సంరక్షణ సామాజిక బాధ్యత : పీడీ


మాట్లాడుతున్న ప్రాజెక్టు డైరక్టర్ ప్రశాంత్‌కుమార్

ఆమనగల్లు : హరితహారం కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని డీఆర్‌డీవో పీడీ ప్రశాంత్‌కుమార్ కోరారు. మొక్కల పెంపకం కార్యక్రమంలో అలసత్వానికి తావివ్వకుండా ఉద్యమం గా చేపట్టాలని సూచించారు. ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో మంగళవారం అభివృద్ధి పనులపై మండల అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ప్రశాంత్‌కుమార్ హాజరై శాఖల వారిగా సమీక్ష చేపట్టారు. ప్రధానంగా హరితహారం కార్యక్రమంపై చర్చకొనసాగింది. రైతులు పంట పొలాలు, గట్ల చుట్టు మొక్కలు పెంచుకునేలా చూడాలని వ్యవసాయశాఖ అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ పథకాల లక్ష్యాల పూర్తికి అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని ప్రశాంత్‌కుమార్ కోరారు. అసంపూర్తి పనుల న్నింటికి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని కోరారు. సమావేశంలో ఎంపిడిఓ వెంకట్రాములు, తహసీల్దార్లు రామ్మోహన్, రవికుమార్, ఎమ్ఈఓ రామేశ్వర్ రెడ్డి, ఎపీడీ ఉమారాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'టీమాస్' ఆవిర్భావ సభకు ఉప్పెనలా తరలిరావాలి


మాట్లాడుతున్న వెంకటయ్య

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకటయ్య

ఆమనగల్లు : ఇబ్రహీంపట్నంలో బుధవారం నిర్వహించే టీమాస్ ఆవిర్భావ సభకు ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల నుంచి ప్రజా, కుల, విద్యార్థి, కార్మిక సంఘాలు, ప్రజలు ఉప్పెనలా తరలివచ్చి విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకటయ్య పిలుపు నిచ్చారు. ప్రభుత్వ అసమర్థ విధానాలు, వైఫల్యాలను సభ విజయవంతం ద్వారా ఎండగట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. టీమాస్ సన్నాహక కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలో వివిధ కుల, ప్రజా, యువజన విద్యార్థి సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తరాలుగా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, ఎంబిసి, మైనార్టీలు అణిచివేత, దోపిడీకి గురవుతున్నారని అన్నారు. అన్యాయాలను ఎదుర్కొనేందుకు 280 సంఘాలతో తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. మండల ప్రజాసంఘాల కన్వీనర్ పిప్పళ్ల శివశంకర్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఇమ్మానియేల్, సీఐటియు జిల్లా కమిటీ సభ్యుడు లాలూనాయక్, ప్రజా సంఘాల నాయకులు శ్రీను, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మైసిగండిలో బోనాలు

ఆమనగల్లు : కడ్తాల మండలం మైసిగండి గ్రామంలో బుధవారం మైసమ్మ బోనాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీటీసీ సభ్యుడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ మంగళవా రం తెలిపారు. బోనాల నేపథ్యంలో గ్రామం లోని మైసమ్మ దేవాలయాన్ని శోభాయమా నంగా అలంకరించారు. బోనాల వేడుకలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవం తం చేయాలని శ్రీనివాస్‌గౌడ్ కోరారు.

బోరు డ్రిల్లింగ్ పనులు ప్రారంభం

తలకొండపల్లి: తాగునీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి తెలిపారు. గ్రామాల అభివృద్ధి విషయంలో రాజకీయాలకు చోటులేకుండా ప్రజలంతా పాలుపంచుకోవాలని ఆయన కోరారు. తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామ పంచాయితీ తాళ్లగుట్టతాండలో తాగునీటి బోరు డ్రిల్లింగ్ పనులను మంగళవారం ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని వివిధ వార్డులలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని హామీఇచ్చారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.4లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి, నాయకులు అజీమ్, రాఘవేందర్, యాదయ్య, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి విగ్రహానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న సర్పంచ్ నర్సింహ

కడ్తాల్ : మండల పరిధిలోని వక్కవరదారం గ్రామంలో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో జ్ఞాన సరస్వతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం స్థానిక సర్పంచ్ నర్సింహ, పాఠశాల చైర్మన్ దన్‌రాజ్‌లు విగ్రహ ప్రతిష్ఠకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. పాఠశాలలో సరస్వతి విగ్రహం ఏర్పాటుకు ముందుకు వచ్చిన జ్ఞానసరస్వతి నిర్వాహకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎమ్.అశోక్, ఉపాధ్యాయులు, ప్రవీణ్, కవిత, నాయకులు నర్సింహ్మగౌడ్, కృష్ణనాయక్, చెన్నయ్య, జనార్దన్ చారి, దన్‌రాజ్, యాదగిరి, బిక్షం, శ్రీనివాస్‌లు, సాయిలు, చందు, శివ, మహేశ్, తదితరులు పాల్గొన్నారు. బిసి వాడలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరు మోటర్‌ను సర్పంచ్ నర్సింహ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.

10న కలెక్టర్‌కు వినతి పత్రమిస్తాం : క్యామ మల్లేష్

యాచారం: కందుకూరు మండలం ముచ్చర్లలో ఫార్మాకంపెనీ ఏర్పాటు చేయరాదని కోరుతూ ఈ నెల 10న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావుకు వినతిపత్రం అందజేస్తామని డీసీసీ అధ్యక్షుడు క్యామమల్లేష్ మంగళవారం యాచారంలో విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. ఫార్మాకంపెనీ ఏర్పాటుపై రాజీలేని పోరాటం చేస్తామన్నారు. రైతులకన్యాయం చేస్తున్న పాలకులకు త్వరలో బుద్ధి చెబుతామని ఆయన చెప్పారు. ముచ్చర్లలో ఫార్మాకంపెనీ ఏర్పాటును అడ్డుకొని తీరుతామని, ఇందుకు గాను కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఓ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

● జాయింట్ కలెక్టర్ సుందర్‌అబ్నార్

మంచాల: రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లాజాయింట్ కలెక్టర్ సుందర్‌అబ్నార్ చెప్పారు. మంగళవారం మంచాల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రెవెన్యూ రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ భూరికార్డులను ప్రక్షాళన చేసి రికార్డులు సవరిస్తామని చెప్పారు. ఇందుకోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటుచేసి క్షేత్రస్థాయి నివేదిక సేకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుచరిత తదితరులున్నారు.

విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

టీఆర్ఎస్వీ జిల్లా కార్యదర్శి కర్నె అరవింద్



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అరవింద్

ఆదిభట్ల: విద్యారంగ అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తోందని టీఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి కర్నె అరవింద్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధి బొంగ్లూరు ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థులకు మంగళవారం రోజున టీఆర్ఎస్వీ మెంబర్ షిప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. విద్యార్థుల సమస్యలపై నిరంతరం పని చేస్తున్నామని అందుకే సభ్యత్వ నమోదుకు విశేషమైన స్పందన వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భగీరథ సాగర్, సతీష్ నాయక్, శ్రవణ్ కుమార్, సాయి కిషోర్, సాయి పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలను

జయప్రదం చేయాలి : ఎస్టీయూ

మంచాల: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏడు దశాబ్దాలుగా ఉద్యమిస్తున్న రాష్ట్రోపాధ్యాయ సంఘం 70 వసంతాల వేడుకలను జయప్రదం చేయాలని ఎస్టీయూ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల కుమార్, రాజమల్లేష్‌లు పిలుపునిచ్చారు. ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మారమోని శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి మంచాలలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ 1947 జూన్ 9న ఎస్టీయూ ఆవిర్భవించడం జరిగిందన్నారు. 70 వసంతాల ఎస్టీయూ ఆవిర్భావ వేడుకలను ఈ నెల 14న హయత్‌నగర్‌లోని స్వామిశంకర్ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలానికి చెందిన ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో ఈ ఉత్సవాల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

'మధ్యాహ్న భోజనం

వండే అవకాశం స్థానికులకే కల్పించాలి'

హయత్‌నగర్: పెద్దఅంబర్‌పేట్ నగర పంచాయతి పరిధిలోని పసుమాముల, పెద్దఅంబర్‌పేట్, తట్టిఅన్నారం, కుంట్లూర్ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండే అవకాశాన్ని స్థానిక మహిళలకే ఇవ్వాలని కోరుతూ మంగళవారం పలువురు మహిళలు నగర పంచాయతి చైర్మన్ ధనలక్ష్మికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 సంవత్సరాలుగా తామే వండి పెడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లేకున్నా అప్పు చేసి విద్యార్థులకు వండి పెడుతున్నాం అన్నారు. ఇప్పుడు తమని కాదని 'మన్నా' అనే సంస్థకు అప్పగించాలని చూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం తమ నిర్ణయం మానుకుని తమకే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మల, లలిత, భారతి, వెంకటమ్మ, శ్రావని, శోభా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మొక్కనూ సంరక్షించాలి

● అభివృద్ధి పనుల సమీక్షా సమావేశంలో డీపీవో పద్మజారాణి

ఇబ్రహీంపట్నం: హరితహారం కింద నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించేట్లు చూడాలని ఎక్కడకూడా మొక్కలు వృథాగా పడేయవద్దని జిల్లా పంచాయతీ అధికారి పద్మజారాణి అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ ప్రాంతంలో వర్షాలు మొహం చాటేసినందున మొక్కలు నాటడంలో కొంత జాప్యం జరుగుతుందని అధికారులు ఆమె దృష్టికి తెచ్చారు. ప్రతి గ్రామంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటేట్లు చూడాలని అధికారులను ఆదేశించారు. ఇళ్లల్లో పెట్టుకునేందుకు పండ్ల మొక్కలు పంపిణీ ఎంత వరకు వచ్చిందంటూ ఆమె ప్రశ్నించారు. పూల మొక్కలు నర్సరీల్లో అందుబాటులో లేవని అధికారులు చెప్పారు. అవసరం మేరకే మొక్కలు తీసుకెళ్లాలని ఎక్కడకూడా వృథాగా పడేయవద్దని డీపీవో సూచించారు. అక్కడ



మాట్లాడుతున్న డీపీవో పద్మజారాణి

క్కడ రైతులు యూకలిప్టస్ మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉన్నారని అవి ఇక్కడ అందుబాటులో లేనందున ప్రతిపాదనలు డీఆర్‌డీవోకు అందజేసినట్లయితే ఐటీసీ నుంచి తెప్పించడానికి పూనుకుంటామని ఆమె చెప్పారు. సమావేశంలో ఎంపీడీవో అనిల్‌కుమార్, ఉపాధి హామీ పథకం ఏపీవో లలిత, సెర్ప్ ఏపీఎం రవీందర్ తదితరులు ఉన్నారు.

మంచాల మండలంలో..

మంచాల: మొక్కల సంరక్షణపై దృష్టిసారించాలని జిల్లా పంచాయతీ అధికారిణి పద్మజారాణి అధికారులను ఆదేశించారు. నోములలో చేపట్టిన వనన్సరీని సందర్శించి మొక్కల పెంపకాన్ని పరిశీలించారు. నర్సరీలో పెంచిన మొక్కలెన్ని, ఇప్పటిదాకా ఎన్ని పంపిణీ చేసిన మొక్కల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షం కురిసిన తదుపరి మొక్కల పంపిణీ చేపట్టాలని అప్పటిదాకా గతంలో నాటిన మొక్కల సంరక్షణపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంచాల తహసీల్దారు కార్యాలయం ముట్టడి



తహసీల్దారుకు వినతి పత్రమిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మంచాల: ఎస్సీవర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఆందోళన మరింత ఉధృతం చేసింది. రాష్ట్రవ్యాపిత పిలుపులో భాగంగా మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు మంచాల తహసీల్దారు కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన చేశారు. అనంతరం తహసీల్దారును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బండమీది కృష్ణ, మండల అధ్యక్షుడు ఏర్పుల మల్లేష్‌లు మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణ కోసం గత 24 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటం చేస్తున్నారని కొనియాడారు. వర్గీకరణ కోసం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు నాన్చివేతధోరణి అవలంబిస్తున్నాయని దుయ్యబట్టారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీవర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నౌసు ప్రవీణ్, ఊదరి నర్సింహ, సదానందం, గ్యార శ్రీనివాస్, నౌసు సాయిలు, పాండు, పి.రవి, నర్సింహ, జగన్, ధనుంజయ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

యాచారంలో కార్యాలయాల బంద్

యాచారం: దళిత వర్గీకరణ చేయాలని కోరుతూ మంగళవారం యాచారం మండల ప్రభుత్వ కార్యాలయాలను కొద్ది సేపు మూయించారు. అనంతరం మండల కాంప్లెక్స్ వద్ద ధర్నా చేశారుపలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో కె.ఉషకు సమర్పించారు. ఈ ఆందోళనలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కంబాలపల్లి జంగయ్య, నాయకులు చింతుల్ల సాయిలు, బోడ అబ్బయ్య, బోడముత్యాలు, జంగయ్య, మస్కు నర్సింహ, అంజయ్య తదితరులున్నారు.

'పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి'



నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఇబ్రహీంపట్నం: సీపీఎస్ రద్దు చేస్తూ పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉఉపాధ్యాయులు మంగళవారం ఇబ్రహీంపట్నంలో నిరసన ర్యాలీ నిర్వహించి తహసీల్దారుకు వినతి పత్రమందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.గాలయ్య, కార్యదర్శి బి.రాములయ్య మాట్లాడుతూ పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామన్నారు. 2013 సెప్టెంబర్‌లో పీఎఫ్ఆర్‌డీఏను చట్టబద్ధం చేశారని దీంతో చనిపోయిన, రిటైర్ అయిన ఉపాధ్యాయలు, ఉద్యోగుల కుటుంబాలు గ్రాట్యుటీ, పీఎఫ్‌లులేక కుటుంబ పింఛన్ అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల బాధ్యులు ఎన్.ఆనంద్‌కుమార్, ఎల్.కిరణ్‌కుమార్, పి.మహేష్, కె.రవి, ఎస్.హరికృష్ణ, కృష్ణారావు, జ్యోతి, విజయలక్ష్మి, భువనేశ్వరి, రమ్య పాల్గొన్నారు.

గొల్లకుర్మలు

ఆర్థికంగా ఎదగాలి

● సహకార సంఘం మండల ప్రధానకార్యదర్శి శేఖర్



గొర్రెలు పంపిణీ చేస్తున్న నాయకులు

మంచాల: గొల్లకుర్మలు ఆర్థికంగా ఎదగాలని గొర్రెకాపరుల సహకార సంఘం ప్రధానకార్యదర్శి యశమోని శేఖర్ సూచించారు. మంచాల మండలం తాళ్లపల్లిగూడ గ్రామానికి చెందిన లబ్దిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డా.చక్రధర్, సహకార సంఘ సభ్యులు కాసవీరయ్య, పొలమోని ఆశయ్య, జంగయ్య, అంజయ్య, దానయ్య, పాక మల్లేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పట్నంలో టీ- మాస్ ఆవిర్భావ సభ : జగదీష్

ఇబ్రహీంపట్నం: తెలంగాణ సామాజిక, ప్రజాసంఘాల ఐక్య వేదిక (టీ-మాస్) ఫోరం రంగారెడ్డి జిల్లా ఆవిర్భావ సభ బుధవారం ఇబ్రహీంపట్నంలో నిర్వహిస్తున్నట్లు మీడియా ఇన్‌చార్జి డి.జగదీష్ తెలిపారు. ఇక్కడ శాస్త్రా గార్డెన్స్‌లో జరిగే ఈ సభలో ప్రజా గాయకుడు గద్దర్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కంచె ఐలయ్య, జె.బి.రాజు, విమలక్క తదితరులు పాల్గొంటున్నట్లు ఆయన చెప్పారు. మధ్యాహ్నం 12 గంటలకు ఈ సభ మొదలవుతుందని ఆయన చెప్పారు. ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

నేడు 'పట్నం'లో

జిల్లా టీమాస్ ఆవిర్భావ సభ

ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీ-మాస్) ఫోరం జిల్లా ఆవిర్భావ సభ ఈనెల 9న ఇబ్రహీంపట్నంలోని శాస్త్రగార్డెన్‌లో జరుగుతుంది. ఈ సభకు ముఖ్య వక్తలుగా గద్దర్, కంచె అయిలయ్య, తమ్మినేనివీరభద్రం, డాక్టర్ జేబిరాజు, విమలక్క, ప్రొఫెసర్లు విశ్వేశ్వరరావు, తిరుమలి, జాన్‌వెస్లీ, సామాజిక సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటున్నారు. ఎల్బీనగర్ చౌరస్తాలో అంబేద్కర్, పూలె, తెలంగాణ సాయుధ పోరాట యోదురాలు వీరనారి చాకలి అయిలమ్మ, శ్రీకాంత్‌చారి, బాబు జగ్జీవన్ విగ్రహాలకు పూల మాలు వేసి నివాళులు అర్పించనున్నారు. ఉదయం 11-30 గంటలకు అంబేద్కర్ చౌరస్తా నుంచి శాస్త్రగార్డెన్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు సభ ప్రారంభం కానుందని టీ మాస్ ఫోరం నాయకులు డి. జగదీష్, భూపాల్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోఆరు.

'వేదిస్తున్న ఆంద్రా ఉద్యోగులను పంపిస్తాం'

అందుకనుగుణంగా పోరాట కార్యాచరణ



మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్

ఆమనగల్లు: విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆంద్రా ఉద్యోగులు తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులపై పెత్తనం చెలాయించడమే కాకుండా వేదింపులకు గురిచేస్తున్నారని ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్ మేడి ఆరోపించారు. ఆంధ్రా ఉద్యోగులను స్వరాష్ట్రానికి పంపిచుడే లక్ష్యంగా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టే పోరాట కార్యాచరణ ప్రణాళిక త్వరలో ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రభుత్వం ఇటీవల క్రమబద్ధీకరించిన నేపథ్యంలో చోటు చేసుకున్న పరిణామాలను అధిగమించేందుకు చేపట్టే కార్యాచరణపై ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ పాత సమావేశ మందిరంలో మంగళవారం ఆమనగల్లు సబ్ డివిజన్ విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆమనగల్లు డివిజన్ అధ్యక్షుడు జైపాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రమేశ్ మేడి , మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు సోమ్లనాయక్, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ హుస్సెన్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేశ్‌మేడి మాట్లాడుతూ సమైక్యరాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియమాకాలలో జరిగిన అన్యాయంపై పోరాడి స్వరాష్ట్రం సాధించుకున్నామన్నారు. కానీ ఆంద్రా ఉద్యోగులు కోర్టులకెళ్లి తెలంగాణ ఉద్యోగులకు వచ్చిన పదోన్నతులను అడ్డుకుంటూ తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ విద్యుత్ ఉద్యోగులకు జరిగే అన్యాయాలపై త్వరలోనే పోరాటా కార్యాచరణ చేపడుతామని చెప్పారు. వనపర్తి ఎస్ఈ గా పదోన్నతి పొందిన లీలావతిని కొందరు ఆంద్రా లాబియింగ్ ఉద్యోగులు వేదింపులకు గురి చేసి చివరకు ఆమె ప్రమోషన్‌ను అడ్డుకొని తిరిగి మళ్లీ డీఈగా పోస్టింగ్ చేయించారని రమేశ్‌మేడి ఆరోపించారు. లీలావతికి జరిగిన అన్యాయంపై న్యాయపోరాటం కొనసాగిస్తామని ఉద్ఘాటించారు. బాబాసాహేబ్ ఆలోచనలతో ఏర్పడ్డ తెలంగాణలో ఆంద్రాపెత్తనాన్ని సహించే ప్రసక్తే లేదని రమేశ్ మేడి పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయానికి తాము సంపూర్ణసహకారమందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సోమ్లు , బీచుపల్లి, హుస్సెన్, జైపాల్, శంకర్, మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం'

కడ్తాల్: ఉపాధ్యాయుల సమస్యలపై ఎస్టీయు టిఎస్ నిరంతరం పోరాటాలు సాగిస్తుందని ఎస్టీయు టీఎస్ రాష్ట్ర సంయుక్త అధ్యక్షుడు కసిరెడ్డి పురుషోత్తంరెడ్డి అన్నారు. ఎస్టీయూటీఎస్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఉద్యమోత్సవంకు సంబంధించి రూపొందించిన కరపత్రాలు, వాల్‌పోస్టర్లను మంగళవారం కడ్తాలలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఎమ్ఈవో రామేశ్వర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ బలోపేతం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూటీఎస్ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తుందని చెప్పారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విదానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. ఎస్టీయూటీఎస్ 70 వసంతాలు ఉద్యమోత్సవ సభ 14న హయత్‌నగర్‌లోని స్వామిశంకర్ పంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షుడు బాల్‌నర్సింహ్మలు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసాచారి, ఆమనగల్లు మండల అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు.

● ప్రజారోగ్యాన్ని పాడు చేసే కంపెనీలు వద్దు
● ఎమ్మెల్యేలు ప్రజల బాగోగులు చూడాలి
● కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యుడు శశిధర్‌రెడ్డి

ఫార్మాకంపెనీ ఏర్పాటు చేయనీయం



చర్చాగోష్టిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి

యాచారం: ముచ్చర్లలో ఫార్మాకంపెనీని ఎట్టి పరిస్థితుల్లో ఏర్పాటు చేయనివ్వబోమని, ప్రపంచ దేశాలు తిరస్కరించబడ్డ కంపెనీలను ముచ్చర్లలో ఏర్పాటు చేయడం కోసం ముఖ్యమంత్రి పూనుకోవడం దారుణమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సమన్వ కమిటీ సభ్యుడు మర్రి శశిధర్‌రెడ్డి తేల్చి చెప్పారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో 'ముచ్చర్ల ఫార్మాకంపెనీ నిర్వాసితులు, కాలుష్యం' అనే అంశంపై మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి అధ్యక్షతన చర్చాగోష్టి జరిగింది. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ పేదల భూములను తీసుకుంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. పచ్చని పొలాల్లో బలవంతంగా కంపెనీ ఏర్పాటు చేయడం తగదన్నారు. కోర్టులు మెట్టికాయలేసినా కంపెనీ కోసం 2013 చట్టాన్ని కాదని భూములు తీసుకోవడం చట్టవిరుద్ధమని చెప్పారు. వందేళ్లుగా సాగు చేసుకుంటున్న దేవాలయాల భూములను 400 మంది రైతుల నుంచి లాక్కోవడం సరైంది కాదన్నారు. కాస్తులో ఉన్న రైతుల పేర్లను తొలగించి దేవాలయాల పేరుమీద రెవెన్యూ అధికారులు ఎందుకు రాసారని అధికారుల తీరుపై విరుచుకుపడ్డారు. రెండ్రోజుల్లో జిల్లా కలెక్టర్, రాష్ట్ర రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సంప్రదించి రైతులను ఆదుకుంటామన్నారు. ఫార్మాకంపెనీ కారణంగా కడ్తాల, ఆమనగల్లు, యాచారం, కందుకూరు మండలాల్లో వందలాది పేద రైతులు బజారున పడతారని ఆవేదన చెందారు. ప్రజారోగ్యాన్ని పాడు చేసే కంపెనీలను ఇక్కడే ఎందుకు ఏర్పాటు చేస్తున్నారో పాలకులు జవాబు చెప్పాలని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిని నిలదీశారు, యూపీఏ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు, రైతు కూలీలకు అండగా ఉందని గుర్తుచేశారు. మల్లన్నసాగర్, కాళేశ్వరం భూనిర్వాసితులకు తాము అండగా ఉండి పోరాటం చేస్తామని ఆయన తేల్చి చెప్పారు. అంతకు ముందు కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను తీర్చడం కోసం పాటుపడాల్సిన ఎమ్మెల్యే ఇందుకు భిన్నంగా నడుచుకోవడం నిజంగా దారుణమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్‌రెడ్డి తీరుపై ధ్వజమెత్తారు. ముచ్చర్ల ఫార్మాకంపెనీ కోసం రైతులు ఉత్సాహంగా భూములు ఇస్తున్నారని మహేశ్వరం, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేలు చెప్పి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. శాసనసభలో భూసేకరణపై తాను మాట్లాడిన రికార్డులను చూస్తే వాస్తవాలు తెలుస్తాయని ఆయన చెప్పారు. ఫార్మాకంపెనీ విషయంలో శాసనసభ రికార్డులు చూడడం కోసం ఇబ్రహీంపట్నం, మహేశ్వరం ఎమ్మెల్యేలు సిద్ధమా అని ప్రశ్నించారు. ముచ్చర్లలో ఫార్మాంకంపెనీని ఏర్పాటు చేస్తే తాను అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వంపై న్యాయపోరాటం చేయడం ఖాయమని అన్నారు. ప్రముఖ పర్యావరణ వేత్తలు డాక్టర్ పురుషోత్తమ్ రెడ్డి, డాక్టర్ ఇంద్రసేనా రెడ్డిలు మాట్లాడుతూ దేశంలో మూడింట ఒకవంతు ఫార్మాకంపెనీలుండగా తెలంగాణలోనే 412 కంపెనీలున్నాయన్నారు. కాలుష్యనివారణకు ఏం చర్యలు తీసుకుంటున్నారో పాలకులు చెప్పకపోవడం దారుణమన్నారు. సమగ్ర నష్టపరిహార ప్యాకేజీని ప్రకటించాలన్నారు. చర్చాగోష్టిలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యామమల్లేష్, ప్రముఖ పర్యావరణ వేత్తలు డాక్టర్ ఇంద్రసేనా రెడ్డి,డాక్టర్ సాయిభాస్కర్, ఈశ్వర్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, రంగా రెడ్డి జిల్లా జెడ్పీఫ్లోర్‌లీడర్ ఏనుగుజంగారెడ్డి కాంగ్రెస్ నాయకులు పండాల శంకర్ గౌడ్, యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దెందిరాంరెడ్డి, యాచారం, కందుకూరు మండలాల కిసాన్‌సెల్ ఛైర్మెన్లు మల్లేష్, వెంకటరాంరెడ్డి, సర్పంచులు మల్లేష్, పాశ్చ్యబాష తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ

వేడుకలను ఘనంగా నిర్వహించాలి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ అన్నారు. మంగళవారం సచివాలయం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. స్వాతంత్ర్య వేడకలను ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు జిల్లాలు సాధించిన అభివృద్ధిపై ప్రసంగాలు రూపొందించాలని సూచించారు. బతుకమ్మ పండగ సందర్భంగా 90 లక్షల చీరలు పంపిణీ చేస్తున్నందునా గ్రామాల వారికి కార్యచరణ తయారు చేసుకోవాలని సూచించారు. అర్హులైన మహిళలకు సెప్టెంబర్ 20 నుంచి చీరల పంపిణీ చేయాలని ఆదేశించారు. బతుకమ్మ చీరలను భద్రపర్చేందుకు అవసరమైన గిడ్డంగులను గుర్తించాలని సూచించారు. రెవెన్యూ భూమి రికార్డుల ప్రక్షాళన గురించి మాట్లాడారు. క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా వాస్తవ పరిస్థితుల ఆధారంగా రికార్డులను తయారు చేయాలని చెప్పారు. హరితహారలో లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు మాట్లాడుతూ, అన్ని శాఖల సమన్వయంతో 45,58,325 మొక్కలు నాటడం జరిగిందని, 56 శాతం జియో ట్యాగింగ్ చేయడం జరిగిందని చెప్పారు. గత 10 రోజుల నుంచి వర్షాలు లేనందునా మొక్కలు నాటడం తగ్గిందని తెలిపారు. వర్షాలు కురిస్తే మొక్కలు నాటుటకు సిద్దంగా ఉన్నట్లు చెప్పారు. బతుకమ్మ చీరలకు 403202 మంది మహిళలను గుర్తించినట్లు చెప్పారు. చీరలను నిల్వ చేసేందుకు మొయినాబాద్, కొత్తూరు గ్రామ పంచాయతీల్లో మార్కెటింగ్ గిడ్డంగులను గుర్తించటం జరిగిందని చెప్పారు. జిల్లాలో రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనకు అవలంభిస్తున్న విధానాన్ని వివరించారు. మిషన్ భగీరథకు సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించి నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అటవీ శాఖ అధికారి వినోద్, సీపీవో శర్మ, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి వెంకటరమణ పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ సింగ్



మాట్లాడుతున్న కలెక్టర్ రఘునందన్‌రావు

నిరుపేదలకు బతుకమ్మ 'చీరలు'

● 4.03 లక్షలు పంపిణీ లక్ష్యం
● 18 ఏళ్లు పైబడిన మహిళలు అర్హులు

ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): ఇప్పటి వరకు ముస్లీంలకు ఇఫ్తార్ విందులు, కొత్త బట్టలు పంపిణీ చేసిన తెలంగాణ సర్కార్ ఈ సారి దసరా పండగకు నిరుపేద మహిళలకు చీరలను కానుకగా ఇవ్వనుంది. విజయ దశమి అతి పెద్ద పండగ కావటంతో బతుక్మ పండగకు చీరలను అందించేందుకు సన్నద్ధమవుతుంది. 18 ఏళ్లు నిండిన పేద మహిళలకు చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించింది. చేనేత వస్త్రాలను పంపిణీ చేయడం వల్ల అటు నేత కార్మికులను ఆదుకోవడంతో పాటు మహిళలకు పండగ కానుక చీరలను అందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. జిల్లాలో మొత్తం 5.18 లక్షల ఆహార భద్రత కార్డులు ఉన్నాయి. అందులో గ్రామీణ ప్రాంతంలో 4.20 లక్షలు కార్డులుండగా పట్టణ ప్రాంతంలో 1.85 లక్షల కార్డులు ఉన్నాయి. ఈ పథకాన్ని గ్రామీణ ప్రాంతానికి వర్తించే విధంగా పౌర సరఫరాల అధికారులు ప్రణాళికను రూపొందిస్తున్నారు. వచ్చేనెలలో విజయదశమి ఉన్నందునా ఆలోపల చీరలను సిద్ధం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. బతుకమ్మ పండగ వరకు చీరల పంపిణీ ఏర్పాట్ల కోసం చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పౌరసరఫరాల శాఖ అధికారులు 18 ఏళ్లు నిండిన 403202 మహిళలను గుర్తించింది. వారందరికి రంగు రంగుల వివిధ రకాల చేనేత చీరలను అందించేందుకు ముందుకు సాగుతుంది. చీరలను నిల్వ చేసేందుకు కొత్తూరు, మొయినాబాద్ గ్రామ పంచాయతీలను గుర్తించారు. మార్కెటింగ్ గిడ్డంగుల్లో చీరల లోడింగ్, అన్‌లోడింగ్ చేసేటప్పుడు, లైటింగ్, చీరల నిల్వకు కావాల్సిన వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. చీరల ప్యాకింగ్, పంపిణీ వంటి విషయాలపై చేనేత అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు. జిల్లాలో బతుకమ్మ పండగకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసే విషయంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. చీరల పంపిణీపై చర్చించారు. గుర్తించిన మార్కెటింగ్ గిడ్డంగులను తనిఖీ చేసి ఈ నెల 11 లోపు నివేదిక అందజేయాలని ఆయన ఆదేశించారు.



పంపిణీకి సిద్ధంగా ఉన్న చీరలు

రేపు మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి రాక

కందుకూరు : రేపు మండలపరిధిలోని పలు గ్రామాల్లో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ సమావేశాలకు మాజీ హోంమంత్రి పి.సబితాఇంద్రారెడ్డి హాజరుకానున్నట్లు ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఎస్.కృష్ణానాయక్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు డిల్లీ శ్రీధర్ తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గురువారం మండల పరిధిలోని సరస్వతిగూడ, అగర్‌మియగూడ, లేమూరు గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి బొక్క జంగారెడ్డి, జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, మహేశ్వరం ఏ బ్లాక్ అధ్యక్షుడు ఎస్.సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లమ్మ బోనాలు

మహేశ్వరం : మండలపరిధిలోని రావిరాల గ్రామంలో ప్రతియేటా శ్రావణమాసంలో అత్యంత వైభవంగా జరిగే శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ 34వ వార్షిక బోనాల ఉత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. కొంగరరావిరాల, సర్దార్‌నగర్, తుక్కుగూడ, మంఖాల్, జిన్నాయిగూడ, మంగళపల్లి, పటేల్‌గూడ, బొంగులూరు, ఆదిభట్ల గ్రామాలతో పాటు నగరం నుంచి వేలాదిమంది భక్తులు బోనాల ఉత్సవాల్లో పాల్గొని రేణుక ఎల్లమ్మ దేవికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మంగళవారం ఉదయం నుండే భక్తులు భారులు తీరి రేణుకా ఎల్లమ్మ దర్శనం చేసుకున్నారు. సామూహిక బోనాల ఉత్సవాల్లో శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, డప్పుల దరువుల మధ్య యువత కేరింతలతో రావిరాల గ్రామ వీధులన్నీ కిటకిటలాడాయి. ఎల్లమ్మ జాతరలో ఒగ్గుకళాకారులు నృత్యాలు , అగ్నిగుండాలు జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, అంజయ్యయాదవ్, ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి, కెఎమ్మార్‌ట్రస్టు చైర్మన్ కొత్త మనోహర్‌రెడ్డి ఎల్లమ్మ దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెల్లల లక్ష్మయ్య, ఉపసర్పంచ్ జైపాల్‌రెడ్డి, ఎంపిటీసీలు సురేష్, రాజు, మాజీ సర్పంచ్ బాట సురేష్, భాస్కర్‌గౌడ్, అశోక్, శ్రీనువాస్, బాలయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బ్రహ్మనాయుడు పాల్గొన్నారు.



ఎల్లమ్మ దేవతను దర్శించుకున్న ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

'కేంద్ర పథకాలు అర్హులకు అందేలా చూడాలి'



మాట్లాడుతున్న పోరెడ్డి నర్సింహ్మారెడ్డి

మహేశ్వరం : కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమపథకాలను గ్రామాల్లో అర్హులైన వారందరికీ అందేలా చూసేటట్లు బీజేపీ కార్యకర్తలను చైతన్యపర్చడంలో పార్టీ మండల నాయకులు ముఖ్య భూమిక పోషించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు పోరెడ్డి నర్సింహ్మారెడ్డి అన్నారు. మంగళవారం మండలపరిధిలోని అమీర్‌పేట గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోతర్ల సుదర్శన్‌యాదవ్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. మండలంలో గ్రామాల్లో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు బూత్‌స్థాయి అధ్యక్షులు కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, కేంద్రం అమలు పరుస్తున్న పథకాలను ప్రజలకు చూపిస్తూ.. ఈ పథకాల ఘనత మాదేనని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పుకోవడాన్ని తెలంగాణ ప్రజలు నమ్మరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2019 నాటికి బీజేపీ ఎదురులేని శక్తిగా తయారవుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బి.పాపయ్యగౌడ్, కడారి జంగయ్యయాదవ్, రాచారి మదన్‌మోహన్‌గుప్త, మాధవాచారి, యాదయ్యగౌడ్, నర్సింగ్‌రాజు, ముత్యం, భూపాల్‌రెడ్డి, శ్రీశైలం, మనోహర్, నందీశ్వర్, యాదయ్య, దేశ్యానాయక్, సిద్దులు, రాజేష్, బాల్‌రాజు, వెంకటయ్య, రాజు, రాఘవేందర్, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

'అన్నిరంగాల్లో రాణించిన వారికి గుర్తింపు'

కందుకూరు : విద్యార్థులు విద్యతోపాటు వివిధరంగాల్లో రాణించిన వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందని కందుకూరు గిరిజన సంక్షేమ శాఖ పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ యాదగిరి అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల విద్యార్థులకు ఇటీవల కుల్కచర్లలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ఆ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు కె.శ్రీకాంత్, పి.అనిల్‌కుమార్, వి.కిరణ్‌లు రాష్ట్రస్థాయికి ఎంపికైన సందర్భంగా మంగళవారం వారిని సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ మండలి చైర్మన్ స్వామిగౌడ్, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌లకు రాఖీ కడుతున్న నార్సింగి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మమత

'రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి'

కందుకూరు : రైతులకు ఉన్న రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాచులూరు, గూడూరు గ్రామాల సర్పంచ్‌లు కళ్ళెం జయమ్మసదానంద్‌గౌడ్, కాకి ఇందిరదశరథలు అన్నారు. మంగళవారం తహసీల్దార్ పి.క్రిష్ణకుమార్ ఆధ్వర్యంలో రెండు గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని మాట్లాడారు. రెండు గ్రామాల్లో 17అర్జీలు వచ్చాయని, అందులో విరాసత్ కోసం వచ్చిన అర్జీలు అక్కడికక్కడే పరిష్కరించినట్లు తెలిపారు. మిగిలిన అర్జీలు పరిశీలించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచులూరు ఎంపీటీసీ బాల్‌రాజ్,ఆర్ఐ జంగయ్య, వీఆర్ఓ రమేష్ బాబు, రామాంజనేయులు, గణేష్, సుధాకర్, దయ్యాల యాదగిరి పాల్గొన్నారు.



విరాసత్ ప్రొసీడింగ్‌ను అందజేస్తున్న సర్పంచ్ జయమ్మసదానందగౌడ్

ఎమ్మార్పీఎస్ దీక్షకు సంఘీభావం



సంఘీభావం తెలుపుతున్న నరేందర్

శంషాబాద్ : పార్లమెంటులో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు శంషాబాద్‌లో చేస్తున్న రిలే నిరాహార దీక్షకు డీసీసీ నాయకుడు జె. నరేందర్ మంగళవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టాలనిలని డిమాండ్ చేశారు.

టీవీ మెకానిక్ కొడుకుకు ఎంబీబీఎస్

ఎంసెట్‌లో 979వ ర్యాంకు సాధించిన మహేశ్వరం విద్యార్థి మిద్దింటి శ్రీనివాస్

మహేశ్వరం : మహేశ్వరం గ్రామానికి చెందిన మిద్దింటి బాల్‌రాజ్ (టీవీ మెకానిక్)కుమారుడు శ్రీనివాస్ ఎంసెట్ ఫలితాల్లో 979వ ర్యాంకు సాధించి నగరంలోని అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీటు సాధించి మంగళవారం కళాశాలలో చేరాడు. ఎంబీబీఎస్ కన్వీనర్ కోటాలో దక్కడం ఎంతో అదృష్టమని శ్రీనివాస్ తండ్రి బాల్‌రాజ్ సంతోషం వ్యక్తం చేశారు.



'మహిళలు రాణించాలంటే విద్యారంగమే కీలకం'

కందుకూరు : మహిళలు అన్నిరంగాల్లో రాణించడానికి విద్యారంగమే కీలకభూమిక పోషిస్తుందని, విద్యార్థినులు విద్యపై శ్రద్ధ చూపాలని సీఐ విజయ్‌కుమార్ కోరారు. మంగళవారం ఏబీవీపీ మండల మహిళావిభాగం నాయకులు నందిని, అశ్విని ఆధ్వర్యంలో మం డలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన రక్షాబంధన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువులో పోటీతత్వంతో పెంచు కోవాలన్నారు. మండలపరిధిలోని విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకొచ్చిన గంటలోపే పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రభాకర్, బీజేపీ మండల అధ్యక్షుడు సాధ మల్లారెడ్డి, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఊటు మహేందర్, రవి కిశోర్, పవన్, నరేందర్, అనీల్, దినేష్, స్వాతి, రుక్సానా, రేష్మ, మాధవి, సరిత పాల్గొన్నారు.



పోలీసులకు రాఖీ కడుతున్న ఏబీవీపీ మహిళా విభాగం నాయకులు

'వర్గీకరణ సాధించే వరకు ఉద్యమం ఆగదు'

మహేశ్వరం : వర్గీకరణ సాధించే వరకు ఉద్యమాలను ఆపేదిలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బక్కని రవిమాదిగ అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముట్టడి, తహసీల్దార్‌కు మెమోరాండం సమర్పించే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి రాగంటి సత్యం, నాయకులు రావుగళ్ళ బాబు, రాకేష్, గణేష్, ప్రశాంత్, జంగయ్య, గణేష్, మనోహర్, సందీప్, యాదగిరి, శ్రీకాంత్, పవన్, ప్రవీణ్, భుజేందర్, అర్జున్, ప్రేమ్‌కుమార్, నర్సింహ్మ పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

'పుట్టిన ప్రతిబిడ్డ ఆరోగ్యంగా ఎదిగితేనే సమాజాభివృద్ధి'

కందుకూరు : పుట్టిన ప్రతిబిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఎదిగినప్పుడే సమాజాభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని కందుకూరు డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్‌వో ఆజీమ్ తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ, మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌పై మంగళవారం కందుకూరు, మహేశ్వరం మండలాలకు చెందిన ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీలు, వైద్యసిబ్బందికి నిర్వహించిన ఒక్కరోజు శిక్షణా శిబిరంలో పాల్గొని ఆయన మాట్లాడారు. రేపటి నుంచి డివిజన్‌పరిధిలోని 1 నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్(నులిపురుగుల నివారణ) మాత్రలను మింగించాలని తెలిపారు. మండలపరిధిలో వైద్యఅధికారుల నివేదికల ప్రకారం 15,829మంది పిల్లలు ఉన్నట్లు తెలిపారు. ఈ మాత్రలను ఇవ్వడం వలన పిల్లల్లో రక్తహీనత, పోషకాహారలోపం, ఆకలి మందగించడం, బలహీనత, కడుపునొప్పి, వికారం తొలగిపోతాయన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో మధ్యాహ్నభోజన విరామసమయంలో ఈ మాత్రలు వేయాలని సిబ్బందికి తెలిపారు. సమావేశంలో మండల వైద్యాధికారి డాక్టర్ విశ్వశాంతి, కందుకూరు రెవెన్యూ డివిజన్‌స్థాయి సిహెచ్‌వో జ్ఞానేశ్వర్, హెచ్ ఈవో సిరాజుద్దీన్, ఆరోగ్యకేంద్రం సిహెచ్‌వో ఎ.అశోక్, పిహెచ్‌వో భారతి, డీపీఎంవో అనంతరావు, దుబ్బచర్ల వైద్యాధికారి పరీక్షిత్, వైద్యసిబ్బంది, ఆశవర్కర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఆజీమ్

నాటిన మొక్కలను సంరక్షించాలి : ఆర్డీవో

కందుకూరు : హరితహారం కార్యక్రమంలో ఇప్పటివరకు నాటిన మొక్కలను వర్షాలు కురిసే వరకు సంరక్షించాలని ఆర్డీవో సిహెచ్. రవీందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఎంటీఎం సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం మేరకు ప్రతి గ్రామంలో మొక్కలు నాటడానికి అన్నిచర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో అనురాధ, తహసీల్దార్ పి.కృష్ణకుమార్, విద్యుత్, పీఆర్, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖల ఏఈలు చక్రపాణి, అనిల్‌కుమార్, జగన్మోహన్‌రెడ్డి, విద్యాధికారి మద్దుల వేణుగోపాల్‌రెడ్డి, వీఆర్‌వోలు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో రవీందర్‌రెడ్డి

ఘనంగా ప్రారంభమైన బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం

కందుకూరు : మండలపరిధిలోని కొత్తూరు గ్రామంలో మంగళవారం ఉదయం బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలో పూర్వికులు ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో బొడ్రాయిని ఏర్పాటు చేశారు. రోడ్డు మరమ్మత్తులతో కుంగిపోవడంతో నూతనంగా తయారు చేసిన బొడ్రాయిని మూడురోజులుగా ఉత్సవాలను నిర్వహించి ప్రతిష్ఠించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గురువారం బోనాలను బొడ్రాయి, పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ దేవతలకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకొని ఉత్సవాలను ముగియనున్నట్లు తెలిపారు.

నేడు కట్టమైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

కేశంపేట: మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామ శివారులో చెరువు గట్టుపైన నూతనంగా నిర్మించిన ఆలయంలో బుధవారం బంగారు కట్టమైసమ్మ విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన చేపట్టనున్నట్లు గ్రామ సర్పంచ్ కృష్ణవేణి వెంకటేష్ తెలిపారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. మఠం శేఖరయ్య స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.


ముస్తాబైన కట్ట మైసమ్మ ఆలయం



ఈ-పాస్‌తో అవకతవకలకు చెక్

లావణ్య, తహసీల్దార్, కేశంపేట

కేశంపేట: చౌకధర దుకాణాల్లో అవకతవకలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ఈ-పాస్ తీసుకువచ్చింది. ఈ విషయంపై తహసీల్దార్ లావణ్యతో ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ.

ప్ర: మండలంలో ఎన్ని చౌకధర దుకాణాలు ఉన్నాయి?

జ: 29 చౌకధర దుకాణాలు ఉన్నాయి. వారికి ఈ-పాస్ మిషన్లను పంపిణీ చేశాం. మిషన్ల వివరాలు సరిపోల్చుకొని సరుకులు ఇవ్వాలని డీలర్లకు సూచించాం.

ప్ర: ఇంటర్నెట్ సౌకర్యం లేక కొన్ని గ్రామాల్లో మిషన్లు పనిచేయడం లేదంటున్నారు, నిజమేనా?

జ: ఈ-పాస్ మిషన్లు వందశాతం పనిచేస్తాయి. అయితే ఐడియా నెట్‌వర్క్‌తో ఈ-పాస్ మిషన్లు అనుసంధానమై ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో ఇంటర్నెట్ సరిగ్గా రాకపోవడంతో సరుకుల పంపిణీలో ఆలస్యం జరుగుతోంది.

ప్ర: కొరత ఉన్న పట్టాదారు పాసు పుస్తకాల కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ: మండలంలో కొత్తగా భూములు కొనుగోలు చేసిన వారికి పట్టాదారు పాసు పుస్తకాలు అందించడంలో కాస్త జాప్యం జరుగుతోంది. త్వరలోనే పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటాం.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

నందిగామ: పర్యావరణ పరిరక్షణపై గురువారం కొత్తూరు ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా ఎన్జీసీ కోఆర్డినేటర్ సాయిప్రసాద్ మంగళవారం తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గంతో పాటు మహేశ్వరం, శంషాబాద్ మండలాల విద్యార్థులు, ఉపాధ్యాయులకు మట్టి వినాయకుల విగ్రహాల తయారీ గురించి వివరించనున్నట్లు తెలిపారు.

టెట్ ర్యాంకర్‌కు ఆర్థిక సాయం

కేశంపేట: ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'టెట్ జిల్లా టాపర్‌గా శ్రీకాంత్' అనే వార్తా శీర్షికకు నాయకులు స్పందించారు. ర్యాంకర్‌ను సన్మానించి ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకొచ్చారు. కాకునూరు గ్రామానికి చెందిన శ్రీకాంత్ ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష మొదటి పేపర్‌లో 135 మార్కులు సాధించి రంగారెడ్డి జిల్లా టాపర్‌గా నిలిచారు. ఇందుకు స్పందించిన టీఆర్‌ఎస్ నాయకుడు వర్కాల లక్ష్మీనారాయణగౌడ్ శ్రీకాంత్‌ను పూలమాలలు వేసి అభినందించారు. డీఎస్సీ శిక్షణ కోసం ఆర్థిక సహాయాన్ని అందిస్తానని వెల్లడించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు జమాల్‌ఖాన్ పాల్గొన్నారు.

చారిత్రాత్మక కట్టడాలు కనుమరుగు..

● కేంద్ర పురావస్తుశాఖ డైరెక్టర్ జనరల్‌కు బక్కని ఫిర్యాదు


బక్కని నర్సింహులు

షాద్‌నగర్ టౌన్: ఫరూఖ్‌నగర్, కేశంపేట మండలాల్లో గల చారిత్రాత్మక కట్టడాలు కనుమరుగవడమే కాకుండా ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయని టీడీపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బక్కని నర్సింహులు కేంద్ర పురావస్తుశాఖ డైరెక్టర్ జనరల్‌కు మంగళవారం ఫ్యాక్స్ ద్వారా ఫిర్యాదు పత్రాన్ని పంపించారు. ఇందుకు సంబంధించిన ప్రతిని పత్రికలకు విడుదల చేశారు. ఫరూఖ్‌నగర్ (షాద్‌నగర్) ప్రాంతం 1692 - 1719 మధ్యకాలంలో వనపర్తి రాజుల పాలనలో ఉండేదని గుర్తుచేశారు. కేశంపేట మండలంలోని హవాయిమియా పడకల్ ప్రాంతంలో సర్వే నెం.227/1లో గల గైరాన్ భూమి అన్యాక్రాంతమయ్యిందని, అందులోని చారిత్రక కట్టడాలు ధ్వంసం చేశారని తెలిపారు. అలాగే షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రస్తుత రైతు కాలనీగా పిలవబడుతున్న ప్రాంతంలో రాజభవనం, కందకాలు ఉండేవని తెలిపారు. ఇవి కూడా కనుమరుగైపోయాయని అన్నారు. చరిత్ర గల జానమ్మ చెరువు మురుగునీటితో నిండిపోయిందని తెలిపారు. సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ కట్టడాల స్థలాలను పరిశీలన చేసి చరిత్ర గల పెదజానంపేట అస్థిత్వాన్ని కాపాడాలని బక్కని నర్సింహులు కోరారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

● తహసీల్దార్‌కు ఉపాధ్యాయ సంఘాల వినతి

కేశంపేట: ఉపాధ్యాయులు, ఉద్యోగ సంఘాలకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలంటూ మంగళవారం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ లావణ్యకు వినతిపత్రం అందజేశారు. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. సుప్రీంకోర్టు 1882లో ఇచ్చిన తీర్పు ప్రకారం పెన్షన్ పొందడం ప్రతి ఉద్యోగి హక్కు అని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి. శివారెడ్డి, మండల అధ్యక్షుడు కుమార్, టీకే ప్రవీణ్, ప్రకాశ్, మల్లికార్జున్, రమేష్, శివలింగం పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

'కొందుర్గును కరువు మండలంగా ప్రకటించాలి'


సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

కొందుర్గు: కొందుర్గు, జిల్లేడ్- చౌదరిగూడ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. వర్షాలు సకాలంలో కురవకపోవడంతో మొక్కజొన్న, పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నాయని, దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. గత నాలుగు నెలలుగా వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆగిర్యాల సబ్‌స్టేషన్ నిర్మాణం పనులు పూర్తయినా.. ప్రారంభించకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. సమావేశంలో ఎంపీటీసీల సంఘం మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, రమేష్, గౌస్, యాదయ్య, కృష్ణయ్య, రాంచంద్రయ్య, అశోక్ పాల్గొన్నారు.

'టీఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీయే'

చౌదరిగూడ: రాష్ట్రంలో టీఆర్‌ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయ పార్టీ బీజేపీనేనని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు. మంగళవారం పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. పూర్తిస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే ముఖ్య ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. 2019లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఆయన అన్నారు. సమావేశంలో మండలలో నెలకొన్న సమస్యలపై తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.భూపాలచారి, నాయకులు కె.కృష్ణారెడ్డి, కుర్మయ్య, చంద్రశేఖర్, అనిల్, రవితేజ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్

నేడు కొత్తూర్‌కు మంత్రుల రాక

కొత్తూర్: కొత్తూర్ మండల కేంద్రంలో బుధవారం పలు అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర హోంశాఖ మంత్రి నాయిని నర్సింహ్మారెడ్డి, రవాణ శాఖ మంత్రి డాక్టర్ మహేందర్‌రెడ్డి మండలకేంద్రానికి వస్తున్నట్లు సీనియర్ టీఆర్‌ఎస్ నాయకుడు పెంటనోళ్ల యాదగిరి, టీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడ ఏనుగు జనార్ధన్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా ఉదయం పది గంటలకు మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మండల పార్టీ కార్యాలయాన్ని 10 గంటలకు ప్రారంభిస్తారని వారు పేర్కొన్నారు. ఇన్ముల్‌నర్వలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్ని, హజరత్ జహంగీర్‌పీర్ దర్గాను దర్శించుకుంటారని పేర్కొన్నారు.

బీజేపీతోనే.. దేశాభివృద్ధి

● పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌గౌడ్

నందిగామ: బీజేపీతోనే దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని, పేదల సంక్షేమం కోసం మోదీ ప్రభుత్వం 106 సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆకుల రమేష్ గౌడ్ అన్నారు. నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామంలో మంగళవారం మండల బీజేపీ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రమేష్‌గౌడ్, అశోక్‌గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్, ఎంపీటీసీ నర్సింలు గౌడ్, నాయకులు శ్రీనివాస్, ప్రసాద్, ప్రభు, సుధాకర్, చెన్నయ్య, బ్రహ్మచారి, వెంకటేష్, మల్లేష్, ఈశ్వరయ్య, సురేష్‌గౌడ్, శివరాజ్ పాల్గొన్నారు.

పాపిరెడ్డిగూడలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

కేశంపేట: మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో మంగళవారం తహసీల్దార్ లావణ్య నేతృత్వంలో ఇందిరమ్మ ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాలతో గ్రామంలో 58 ఇళ్లు కట్టుకున్నారని, అందుకు సంబంధించిన వివరాలను పరిశీలించడానికి వచ్చినట్లు ఆమె వివరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ బాలవర్ధన్, పీఆర్‌ఏఈ యాదగిరి, వీఆర్వో అంతయ్య తదితరులున్నారు.

'వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషి'

షాద్‌నగర్‌రూరల్: వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం కృషిచేస్తామని నూతనంగా ఎంపికైన షాద్‌నగర్‌టౌన్ అధ్యక్షుడు భవనం శ్యాంసుందర్‌రెడ్డి, ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు ఇస్నగారి హరికుమార్ అన్నారు. హైదరాబాద్ నగరంలోని హబ్సిగూడ వినియోగదారుల హక్కుల పరిరక్షణ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం శ్యాంసుందర్‌రెడ్డి, హరికుమార్‌ను ఎంపికచేస్తూ నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజుగౌడ్, షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.


నియామకపత్రం అందిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

టీఆర్‌ఎస్వీ సభ్యత్వ నమోదు



నియామకపత్రం అందిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

కేశంపేట: మండల కేంద్రంలోని శ్రీ హిందూ డిగ్రీ కళాశాలలో మంగళవారం టీఆర్‌ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సహకారం గురించి నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నలవోలు మురళీధర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు వర్కాల లక్ష్మీనారాయణగౌడ్, జమాల్‌ఖాన్, ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణ, టీఆర్‌ఎస్వీ నాయకులు శరత్‌కృష్ణచారి, ఎల్లమోని మహేందర్, చెర్కశివ తదితరలు పాల్గొన్నారు.



మూడుచింతలపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్





హరితహారం మొక్కలను తీసుకెళ్తున్న గ్రామస్థుడు

జోరుగా.. హుషారుగా

మేడ్చల్ జిల్లాలో సీఎం పర్యటన విజయవంతమైంది. శామీర్‌పేట మండలం మూడుచింతలపల్లి గ్రామసభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల సమగ్రాభివృద్ధికి త్వరలో రూ.120 కోట్లు మంజూరు చేయనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. సభ ఆద్యతం వరాలజల్లుతో జోరుగా.. హుషారుగా సాగింది. గ్రామాల్లో విద్యార్థులు, రైతులు కథానాయకులుగా తయారుకావాలని సీఎం ఆకాంక్షించారు. రాష్ట్రంలో కరెంటు పీడ పోయిందని, రానున్న రోజుల్లో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. భూముల మ్యుటేషన్ అధికారం తహసీల్దార్లకే అప్పగించి. నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలను సృష్టించడానికి వీలు లేకుండా కొత్త పద్ధతిలో పాసుపుస్తకాలను పంపిణీ చేస్తామన్నారు.



తెలంగాణ పోరాట యోధుడు వీరారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీఎం కేసీఆర్





సీఎం కాన్వాయి, సభా ప్రాంగణానికి వస్తున్న సీఎం కేసీఆర్





గ్రామసభలో ఫిర్యాదులు నమోదు చేస్తున్న అధికారులు, పాల్గొన్న పాఠశాల విద్యార్థులు





పోతారం సర్పంచ్ భాగ్యలక్ష్మీతో మాట్లాడుతున్న సీఎం, కేశవరంలో పంచాయతీ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తున్న సీఎం కేసీఆర్





సీఎంకు రాఖీ కడుతున్న మహిళామణులు, పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న పండితులు





బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కలెక్టర్ ఎం.వి. రెడ్డితో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, సీఎంవో సెక్రటరీ స్మితా సబర్వాల్





సీఎం కేసీఆర్‌కు రాఖీ కడుతున్న సర్పంచ్ పద్మాలక్ష్మారెడ్డి, కలెక్టర్ ఎం.వి రెడ్డితో సీఎం మాటమంతి



సీఎంకు అభివాదం చేస్తున్న నారాయణ్‌పూర్, పోతారం, అనంతారం గ్రామాల ప్రజలు

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్తా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: ఎ
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాస్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్తా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: డి
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : ------------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: సి
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: థర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది థర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాఖియ వెల్లి
సి) ఇండియన్ షేక్స్పియర్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్స్పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : --------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I)
అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పందొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: బి

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : -----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ----------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: సి

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: డి

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పందొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: బి

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఒఐసిఎల్

ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఒఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 300
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చురీస్ 2, జనరలిస్ట్స్ 223, లీగల్ 30, ఆటోమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.orientalinsurance.org.in/Career.jsp


బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: 13
